ANDHRA JYOTI, VIJAYAWADA, Regd. No. HVJ 37

ఆంధ్రజ్యోతి

Telephones : 74212· 74343

సంపుటి 18 సంచిక 87 | విజయవాడ, సెప్టెంబర్ 27 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు కావలెను

రికగ్నైజ్‌డ్ హైస్కూలులో పనిచేయుటకు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు కావలెను. అప్లికేషన్ ఫారముతోపాటు ట్రూ కాపీలు కలిపి తేది 2-10-1977 లోగా కరస్పాండెంటుగారికి పంపాలి.

రామచంద్రరావుపేట, ఏలూరు-2.

ఎం. సత్యనారాయణ, (కరస్పాండెంటు)

మా ఖాతాదారులకు ఆధునిక తెలుగు, ఇంగ్లీషు టైపులు కళాత్మకంగా అందించుటకై నేడే క్రొత్త ఆటోమేటిక్ మెషీన్ ప్రారంభిస్తున్నాము.

శ్రీనివాస టైప్ ఫౌండ్రీ

గోపువారివీధి, గోపాలరెడ్డి రోడ్డు

విజయవాడ - 520 002

ఫోన్ : 74781

123570

మొత్తం దేశానికి ఒకే బియ్యపు మండలం ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన

హైదరాబాద్‌లో ప్రధాని శ్రీ మొరార్జీ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26—"అవినీతికి దారితీసే అనవసరమైన కంట్రోల్స్' అన్నింటిని జనతాపార్టీ ప్రభుత్వం తొలగించగలదని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి నే డిక్కడ ప్రకటించారు.

బియ్యం రవాణా ఆంక్షలు తొలగించి మొత్తం దేశాన్ని ఒకేబియ్యపు మండలంగా చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యోచనను జనతా ప్రభుత్వం పరిశీలించగలదని ప్రధాని చెప్పారు.

అదే విధంగా చక్కెర విషయంలో ద్వంద్వ విధానానికి స్వస్తిచెప్పే ప్రతిపాదన కూడా ప్రభుత్వం పరిశీలనలో కలదని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

మద్రాసు నుంచి ఢిల్లీ వెడుతూ విమానం మారడానికి బేగంపేట విమానాశ్రయంలో ఆగిన సందర్భంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఆయన పైవిధంగా అన్నారు.

ధరలు తగ్గుముఖం

ఇటీవల ధరలు తగ్గుముఖం పట్టినట్టు ప్రధాని శ్రీ మొరార్జీ చెప్పారు. బియ్యం ఖాద్యతైలాలు, గోధుమధరలు తగ్గుతున్నవని ఆయన చెప్పారు. బియ్యం, చక్కెర, గోధుమ ఉత్పత్తి తగినంతగా కలదనికూడా ఆయన అన్నారు.

ప్రభుత్వం అనవసరమైన కంట్రోల్స్ అన్నింటిని తొలగించి. ఆహార పదార్థాల [illegible] అనుమతించగలమని ఆయన చెప్పారు.

రాజ్యాంగ సవరణ

రాజ్యాంగం 42 వ సవరణలో పొందుపరచినకొన్ని అంశాలు తొలగించుకు రాజ్యాంగాన్ని తిరిగి సవరించాలన్న జనతాపార్టీ ప్రతిపాదన అమలుకు కాంగ్రెసు పార్టీ తన సహకారాన్ని నిరాకరించడం కష్టమని ప్రధాని స్పష్టం చేశారు. రాజ్యాంగం 42వ సవరణలో కొన్ని అంశాలను ప్రజలు అంగీకరించరని ఆయన అన్నారు. ఆయా సవరణల మంచి చెడ్డలను బట్టి కొన్నట్టు మద్రాసు వార్త.

వాటిని బలపరచగలమని కాంగ్రెసుపార్టీ వాగ్దానం చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగం 42 వ సవరణలో మార్పులను పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదించగలమని శ్రీ మొరార్జీ తెలియజేశారు.

ఆర్థికవ్యవస్థ

దేశ ఆర్థికవ్యవస్థ బాగా జీతం వచ్చే వారికి మాత్రమేకాక, తక్కువ జీతంపొందుతున్నవారి పరిస్థితులను మెరుగుపరచడానికి కూడా తోడ్పడాలని శ్రీ దేశాయి చెప్పారు.

తంతి తపాలా, రైల్వేల ఉద్యోగులు వేతనాలు పెంచాలని, బోనస్ చెల్లించాలని చేస్తున్న విజ్ఞప్తులను విలేకరులు ప్రధాని దృష్టికి తీసుకొని రాగా ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

సమాచార్ భవిష్యత్తు

"సమాచార్" భవిష్యత్తుపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం గైకొనగలదని ప్రధాని చెప్పారు.

రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ అధ్యక్షతన గల మంత్రివర్గ ఉపసంఘం ఈ విషయం పరిశీలనలో కలదని శ్రీ మొరార్జీ తెలియజేశారు.

గవర్నర్, ముఖ్యమంత్రి ప్రభృతుల స్వాగతం

ప్రధానికి బేగంపేట విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు, తదితర రాష్ట్ర మంత్రులు, అధికారులు స్వాగతం చెప్పారు.

దక్షిణాదినుంచి మధురాసు తూతులతో వెడుతున్నట్టు ప్రధాని పేర్కొన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ జుల్పీఖుర్లా 26వ తేదీన తమిళనాడు ఆర్థిక మంత్రి శ్రీ మనోహరన్‌ను కలుసుకున్నట్టు మద్రాసు వార్త.

"జనతా పార్టీలో విభేదాలు ప్రణయ కలహాలవంటివే"

హైదరాబాద్, సెప్టెంబర్ 26—జనతా పార్టీలోని భాగస్వామ్య పక్షాల మధ్య విభేదాలను "కొత్తగా వివాహం చేసుకొన్న దంపతులమధ్య తలెత్తేచిన్న విభేదాల వంటివి"గా వర్ణించ వచ్చునని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

మద్రాసునుంచి ఢిల్లీవెడుతూ ఇక్కడ విమానాశ్రయంలో వున్న కొద్దిసేపు వ్యవధిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని ఆ విధంగా వర్ణించారు. తమ విభేదాలను అదుపుతప్పే విధంగా పెరగనిస్తే దేశానికి వివత్కరంగా తయారౌతాయని జనతాపార్టీలోని ప్రతి ఒక్కరు నేను గుర్తించారని. అదే జనతాపార్టీకి బలమని శ్రీ దేశాయి అన్నారు.

విభేదాలు, పార్టీల మార్పిడి కాంగ్రెసు పార్టీలో కూడా వున్నాయని ఆయన చెప్పారు.

శ్రీమతి గాంధి వైఖరి ఇప్పటికీ మారకపోవడం విచారకరం

—ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 26—"ఇంతవరకు ఆమెలో ఎలాంటి మార్పు రానందుకు విచారిస్తున్నాను. వెళ్ళిపోతున్న పడుతున్న చిహ్నాలు ఆమెలో ఏమీ కనిపించడంలేదు" అని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నే డిక్కడ వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవలి వైఖరిని గురించి ఒక విలేకరి వర్ణించిన దానిపై వ్యాఖ్యానిస్తూ శ్రీ దేశాయి ఆ విధంగా అన్నారు.

నేటి ఉదయం మద్రాసునుంచి ఢిల్లీ వెళ్తూ ఇక్కడ ఆగినప్పుడు విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని ఆ విషయం చెప్పారు. "ఇప్పుడు కూడా ఆత్యయిక పరిస్థితిని పమర్థించడం విచిత్రం" అని ఆయన అన్నారు.

"ఆత్యయిక పరిస్థితి కావాలని ఇప్పుడు కూడా ఆమె కోరుతారా?" అని శ్రీ దేశాయి ప్రశ్నించి. "ఆత్యయిక పరిస్థితిని మేము ప్రకటించి, ఆత్యయిక పరిస్థితి కాలంలో మమ్మల్ని పుంచిన స్థానంలో ఆమెను పుంచడం ఆమెకు ఇష్టమేనా? అదే ఆమెకు వా సవమైన పరీక్ష అని శ్రీ దేశాయి అన్నారు.

"ఆ చక్కకు నన్ను ఆమె తీసుకెళ్ళలేదు. ఆ అంచుకు ఎవరైనా నన్ను ఎలా తీసుకెళ్ళగలరు?" అని ప్రధాని ప్రశ్నించారు.

శ్రీమతి గాంధి చెబుతున్న మరొక విచిత్రమైన విషయం ఏమిటంటే ఇప్పుడు పత్రికా స్వేచ్ఛలేదని అని శ్రీ దేశాయి చెప్పి, "ఇప్పుడు మీకు స్వేచ్ఛలేదా?" అని విలేకరులను ప్రశ్నించారు. పత్రికా స్వాతంత్ర్యమే లేకపోయినట్టయితే, ఆమెకు అంత ప్రచారం లభించి వుండేది కాదు" అని శ్రీ దేశాయి అన్నారు.

"ఆమె క్రుంగిపోవాలని నేను కోరడం లేదు. అంతేకాదు. ఎవరైనా సరే క్రుంగిపోవాలని నేను కోరను" అని శ్రీ దేశాయి చెప్పారు.

"మారవలసిన అవసరం ఆమెది. ఆమెను మార్చడానికి నేనెవరిని ?" అని ప్రధాని ప్రశ్నించారు.

హింసను ద్వేషిస్తానని శ్రీమతి గాంధి తమతో చెప్పినట్టు శ్రీ దేశాయి తెలియజేశారు. తానెప్పుడూ హింసను గురించి మాట్లాడలేదని కూడా లోగడ తనను కలుసుకొన్నప్పుడు ఆమె చెప్పారని, "ఆమె చెప్పిన దానిని నమ్మాలి" అని శ్రీ దేశాయి అన్నారు.

ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి తిరుమలలో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించినప్పుడు అభిషేకజలంతో నిండిన పెద్ద వెండిగిన్నెను అర్చకులవద్దనుంచి స్వీకరిస్తున్న దృశ్యం. కుడివైపు ఫొటోలో ఆలయం వెలుపలికి వచ్చినప్పుడు ప్రజలకు ఆయన ప్రత్యభివాదం చేస్తున్న దృశ్యం

వర్షాభావ పరిస్థితులు సమీక్షించడానికి ఉన్నతస్థాయి సమావేశం: ముఖ్యమంత్రిచే ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26— గత మూడున్నర సంవత్సరాలలో ఇంత దుర్భిక్ష సంవత్సరం చూడలేదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు పత్రికా విలేకరులను ఆదేశనతో చెప్పారు.

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను సమీక్షించడానికి ముఖ్యమంత్రి నేడు ఒక ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ఆర్థిక మంత్రి, రోళ్లు, జివనాలశాఖ మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శాఖమంత్రి, మిడియమ్, మైనర్ ఇరిగేషన్‌శాఖ మంత్రులు, ఈ శాఖల చీఫ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం తక్షణమే పనులు ప్రారంభించవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశించారు.

అన్ని శాఖలక్రింద 100 కోట్ల రూపాయలు ఈ ఏడాది ఖర్చుపెట్టవలసి వుంటే దినివల్ల తగినంత ఉపాధి లభిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు.

నేటి సమావేశం ప్రధాని శ్రీ మొరార్జీ చెబుతూ హైదరాబాద్ విమానాశ్రయంలో ఆగినప్పుడు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితిని గురించి చెప్పామని ఆయన సానుభూతితో విన్నారని. మీరు నాలుగు రోజులలో ఒక నివేదిక ఢిల్లీకి పంపుతూ తాను లేఖ వ్రాస్తానని ముఖ్యమంత్రి చెప్పారు అన్న ఉల్లాల కరెక్టర్లనుంచి తనకు సిఫారసులు అందాయన్నారు.

నాగార్జునసాగర్ క్రింద 40 కోట్లు, పోచంపాడుక్రింద 20 కోట్లు ఖర్చుచేయవలసివున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. అక్టోబరులో కూడా వర్షాలు లేకుంటే సహాయ కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అయితే రాష్ట్రంలో విద్యుత్ సరఫరా మాత్రం బాగానే వుందని ముఖ్యమంత్రి చెబుతూ, శ్రీకాకుళం, విశాఖలలో వర్షాలు బాగా పడ్డాయన్నారు.

కృష్ణాజిల్లా మెట్టప్రాంతాలు, పశ్చిమ గోదావరి, కరీంనగర్, నల్గొండ, హైదరాబాద్, ప్రకాశం, మెదక్ జిల్లాలలోను, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలోను వర్షాభావంవల్ల క్షామపరిస్థితి ఏర్పడినప్పటికీ ఈ వారంలో వర్షాలుపడినా రాయలసీమలో మేడుశనగ బాగా వుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

రాజధానిలో ఇప్పుడు దోపిడీ దొంగలు లేరని, ఇతర రాష్ట్రాలకు పారిపోయారని, పోలీసుపార్టీ వారిని వెన్నాడుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు. కొందరు దొంగలు ఎట్టుపట్టేరని. వీరిరాకు ఇప్పుడు అనవసరమని అన్నారు.

పారిశ్రామిక దేశాలద్వారా సహాయం తగ్గుదల

అభివృద్ధిచెందుతున్న రాజ్యాల ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబర్ 26— పారిశ్రామిక దేశాలు అభివృద్ధి సహాయానికి తక్కువ సహాయం అందజేయడం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆందోళన వెలిబుచ్చాయి.

అభివృద్ధి చెందుతున్న 20 దేశాలకమిటీ సమావేశంలో ఈ ఆందోళన వెలిబుచ్చారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ సంపన్న దేశాల మొత్తం జాతీయ వాదంలో 0.7 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆర్థిక సహాయంగా ఇవ్వాలని సూచించగా. ఇప్పుడు ఈ దేశాలు అందజేస్తున్న సహాయం 0.3 శాతం మాత్రమేనని వారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో భారత ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ప్రసంగిస్తూ 0.7 శాతం లక్ష్యాన్ని చేరడానికి ఒక కాల పరిమితి కార్యక్రమాన్ని రూపొందించాలని అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏకగ్రీవంగా సంపన్న దేశాలు తమ సహాయాన్ని పెంచాలని కోరుతున్నాయి పటికి ప్రపంచ బ్యాంకి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అధ్యక్షుల హామీ మద్దతుకూడా వుంది

ప్రపంచం బ్యాంకి లెక్కల ప్రకారం సంపన్న దేశాలనుంచి అభివృద్ధి సహాయం కడచిన 11 సంవత్సరాలలో తగ్గుతూవుంది. 1961 లో 0.53 శాతం వుండగా 1973 నాటికి అది 0.30 శాతానికి తగ్గుతుంది.

ప్రధాని శ్రీ మొరార్జీ ఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— తమిళనాడు, కేరళలో అయిదు రోజుల పర్యటన ముగించుకొని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నేటి ఉదయం ఇక్కడికు తిరిగి వచ్చారు. ప్రధానితోపాటు ఇందనంశాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్ కూడా వున్నారు.

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి విమానాశ్రయం నుంచి నరాసరి రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళి, అమెరికాలో చికిత్స పొంది తిరిగి వచ్చిన రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని పరామర్శించారు.

ప్రజోపకరమైన సర్వేసుగా చక్కెర పరిశ్రమ

హైదరాబాద్, సెప్టెంబర్ 26— ఈ నెల 28వ తేదీ నుంచి మరొక ఆరు నెలల పాటు చక్కెర పరిశ్రమను ప్రజా అవసరమైన సర్వీసుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది

బందరురోడు పై ప్రమాదంలో ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 26— నిన్న మధ్యాహ్నం ఇక్కడి బందరురోడ్డు బెంజి కంపెనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 40 ఏళ్ళ వల్లా గురవారెడ్డి చనిపోయాడు. లారీ డ్రయివరును అరెస్టుచేసి ట్రాఫిక్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కన్నూరు తీరంలో రెండు వర్గాలకు చెందిన జాలర్లమధ్య సంఘర్షణ ఫలితంగా పలువురు గాయపడినట్టు కన్నూరు వార్త.

ప్రముఖ నృత్య కళాకారుడు ఉదయ్‌శంకర్ కాలధర్మం

కలకత్తా, సెప్టెంబర్ 26— ప్రముఖ నృత్య కళాకారుడు. ఉదయ్‌శంకర్ నేటి తెల్లవారుజామున 6-10 గంటలకు ఇక్కడ ఆస్పత్రిలో చనిపోయారు.

ఆయన వయస్సు 77 సంవత్సరాలు. తీవ్రమైన గుండెజబ్బు వచ్చి ఆయన

శ్రీ ఉదయశంకర్

గత 11 వ తేదీన ఆస్పత్రిలో చేరారు. ఆయనకు చికిత్స చేయడంకోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డాక్టర్ ఎం. కె చెట్రి నాయకత్వాన ముగ్గురితోకూడిన డాక్టర్ల బృందాన్ని నియమించింది.

ఆయనకు భార్య అమలాశంకర్, కుమారుడు ఆనందశంకర్, కుమార్తె మమతా శంకర్ వున్నారు.

జీవిత సంగ్రహం

ఉదయశంకర్ 1900 సంవత్సరం డిసెంబరు ఎనిమిదవ తేదీన జన్మించారు.

చిత్రకారుడుగా శిక్షణపొందిన ఉదయ్‌శంకర్ నృత్యకారుడుగా స్థిరపడి, దాదాపు అర్ధశతాబ్దం పాటు ఆ రంగంలో ఎదురు లేనివిధంగా నిలుచుకొన్నారు.

భారతీయ తత్వశాస్త్రాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ చిత్రలేఖనం. శిల్పకళలను గురించి ఆనందకుమారస్వామి 20 శతాబ్దంలో పశ్చిమ దేశాలలో ప్రచారంచేసినట్టుగానే భారతీయ నృత్య కళను గురించి ఉదయ్ శంకర్ పశ్చిమ దేశాలలో ప్రచారం చేశారు.

నాటకం, సినిమా కళలను రెండింటిని కలపడం ద్వారా కొన్ని సంవత్సరాల క్రితం ఆయన ఒక నూతనకళా రూపాన్ని సృష్టించారు.

పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఆయన తల్లిదండ్రులు ఉదయ్‌పూర్‌లో వుండగా ఆయన జన్మించడంవల్ల ఉదయ్‌శంకర్‌అని నామకరణం చేశారు.

ఉదయ్‌శంకర్ ప్రాథమిక విద్య బెనారస్‌లో కొనసాగించారు. రాయల్ ఆర్ట్స్ కళాశాలలో చిత్రలేఖనం నేర్చుకొడానికి ఆయన ఇంగ్లండ్ వెళ్ళారు.

సోవియెట్ బాలె నృత్య కళాకారిణి అనా పావ్‌లోవాతో పరిచయం అయిన తరువాత ఆయన నృత్యకళ అభ్యసించడం ప్రారంభించారు. రాధగా పావ్‌లోవా, కృష్ణుడుగా ఉదయ్‌శంకర్ లండన్‌లోని రాయల్ ఓపెరాలో ప్రదర్శనలు ఇచ్చారు. తరువాతఆమె బృందంలో సభ్యుడుగా కెనడా, అమెరికాలో పర్యటించి, ప్రదర్శనలు ఇచ్చారు.

రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఉదయ్‌శంకర్ భారతదేశం తిరిగివచ్చి అల్మోరాలో ఒక నృత్య పాఠశాలను స్థాపించారు. అది సాంస్కృతిక కేంద్రంగా ప్రసిద్ధి కెక్కింది.

తన కళను పరింతగా ప్రచారం చేయడానికి నృత్యం ప్రాతిపదికగాగల చలన చిత్రం "కల్పన"ను నిర్మించారు. కళాత్మకమైన చిత్రంగా పేరు తెచ్చుకొన్నటికీ, ఆర్థికంగా నష్టపోయారు.

సంగీత నాటక అకాడమీ, కేంద్రప్రభుత్వం ఆయనను సన్మానించాయి. 1971 లో ఆయనకు పద్మభూషణ్ అవార్డు లభించింది.

భారతీయ నృత్యం పునర్ వికాసానికి ఆయన చేసిన కృషికి 1975 లో ప్రత్యేక న్యాతకోత్సవంలో విశ్వభారతి విశ్వవిద్యాలయం "దేశికోత్తమ" బిరుదులో సత్కరించారు.



భుట్టోపై లాహోర్ హైకోర్టుచే కొత్త ఆరోపణ

ఇస్లామాబాద్, సెప్టెంబర్ 26— తమ అధికారంలో వుండగా న్యాయాధికారులపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగించిన ఆరోపణపై సమాధానం చెప్పడానికి కోర్టుకు హాజరు కావలసిందిగా పాకిస్తాన్ మాజీ ప్రధాని శ్రీ భుట్టోను నిన్న లాహోరు హైకోర్టు ఆదేశించింది.

లాహోర్ హైకోర్టులో భుట్టోపైగల హత్యకు ఉత్తర్వు, అక్రమంగా డిటెన్షన్, రాజకీయ ప్రత్యర్థులను ఎత్తుకుపోవడం, హింసించడం, కోర్టు ధిక్కరణ తదితర ఆరోపణలపై ప్రస్తుతం విచారణ జరుగుతున్నది.

భుట్టో 1976 నవంబరులో జాతీయ అసెంబ్లీలో మాట్లాడుతూ న్యాయాధికారులపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగించారని నిన్న లాహోర్ హైకోర్టు జారీ చేసిన నోటీసులోవుంది. ఈ నోటీసుకి ఆరు నెలలు జైలు గరిష్ట శిక్షగా వుంటుంది.

ఈ కేసు విచారణకుగాని, భుట్టో కోర్టుకు హాజరుకావలసిన తేదీగాని లాహోర్ హైకోర్టు నిర్ణయించలేదు.

భుట్టోను విడుదలచేయాలనికోరుతూ భుట్టో భార్య బేగమ్ నుస్రత్‌భుట్టో దాఖలుచేసిన పిటిషన్‌పై రావల్పిండి సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది భుట్టోమంత్రివర్గంలోని సభ్యులను, పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నాయకులనుకూడా విడుదల చేయాలని ఆమెలన పిటిషన్‌లో కోర్టును కోరారు.

సైనిక పాలనా నిర్వహణ ప్రధాన అధికారి జనరల్ జియా ఉల్‌హక్ ఉత్తర్వులపై భుట్టోను ఈ నెల 17 న అరెస్టు చేశారు.

భుట్టోను, ఆయన సహచరులను సైనిక న్యాయ స్థానాలు విచారించవలసి వుంది. అయితే తేదీలు నిర్ణయించలేదు.

మార్షల్‌లా ఉత్తర్వు ప్రకారం ఏ ఆరోపణలపై భుట్టో, ఆయన సహచరులు అరెస్టయ్యారో, ఆ ఆరోపణలకు సమాధానమిచ్చే నిమిత్తం వారిని సుప్రీం కోర్టుకు హాజరుపరచాలని శ్రీమతి భుట్టో తమ పిటిషన్‌లో కోరారు.

ప్రస్తుతం భుట్టో, ఆయన సహచరులు కోర్టుకు రావలసిన అవసరం లేదని కోర్టు తెలియజేసింది.

భుట్టోను సుప్రీంకోర్టులో హాజరుపరచేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. డిటెన్యూలను జైళ్ళలోవారి న్యాయవాదులు చూడవచ్చునని ప్రభుత్వన్యాయవాది చెప్పారు బేగమ్‌భుట్టో పిటిషన్‌ను విచారించడానికి సుప్రీంకోర్టు గల అధికారాన్నికూడా ప్రభుత్వం ప్రశ్నిస్తున్నది

మార్షల్‌లా విధించి, సైన్యం ప్రభుత్వాధికారాన్ని చేపట్టనందర్వాత దేశంలో పౌరుల ప్రాథమిక హక్కులు రద్దయ్యాయని ప్రభుత్వ న్యాయవాది బారిష్టర్ అల్లాఖష్, కె ట్రోహా చెప్పారు.

సైనిక ప్రభుత్వం చర్యలను కోర్టు పరిశీలించకూడదని, దానికి ఆ అధికారం లేదని ఆయన అన్నారు. భుట్టోను అరెస్టుచేసిన మార్షల్‌లా ఉత్తర్వులో, అరెస్టును సవాలు చేయడానికి వీలు లేదని స్పష్టంగా వుందని ఆయన పేర్కొన్నారు.

బేగమ్ నుస్రత్ న్యాయవాదుల వాదనను, ప్రభుత్వ వాదనను తాను వినగలనని సుప్రీంకోర్టు తెలియజేసింది.

జులై ఐదున సైన్యం అధికారం హస్తగతం చేసుకున్న తర్వాత రాజ్యాంగాన్ని రద్దు చేయడం జరిగింది. ఇతర చట్టాలు మాత్రం అమలులో వుంటాయని బ్రోహి చెప్పారు దీనికి కారణం జనరల్ జియాఉల్ హక్ వాటి కొనసాగింపుకు అనుమతించడమేనన్నారు.

భుట్టోను విడుదల చేయాలని, వివక్షకూడదని వినాదాలుచేస్తూ నిన్న రెండవ రోజుకూడా సుప్రీం కోర్టుముందు 200 మహిళలు ప్రదర్శన జరిపారు.

లోకంతీరు

"కరాటే ఫైట్ అంటే ఏమిటో అనుకున్నా. అదవాళ్ళు ఏటి పంపు దగ్గర చేతులతో పోరుచుపున్నట్టుంది."

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

చెరకు, చక్కెర

ఉత్పత్తిదారుల ప్రయోజనాలకు, వినియోగదారుల ప్రయోజనాలకు ఎప్పుడైనా, ఎక్కడైనా కొంత వైరుధ్యం తప్పదు. ఉత్పత్తిదారులు కోరినమేరకు వారి ఉత్పత్తుల ధరలు పెంచితే వినియోగదారులకు ఇబ్బంది. వినియోగదారులకు ప్రయోజనకరంగా ధరలు తగ్గిస్తే ఉత్పత్తిదారులకు నష్టం. ఉభయుల ప్రయోజనాలను సమన్వయంచేయడం ఒక పెద్ద సమస్యే.

ఆంధ్రప్రదేశ్ చెరకు రైతులు తమ ఉత్పత్తికి గిట్టుబాటైన ధరను నిర్ణయించాలని చాలాకాలంగా కోరుతున్నారు. వీరి కోర్కె సమంజసం, సహేతుకం అనడంలో సందేహం లేదు. ఎరువుల ధరలు, క్రిమిసంహారకౌషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. కూలి రేట్లు, విద్యుచ్ఛక్తి రేట్లు, ఇంకా రకరకాల పన్నులు పెరిగాయి. మొత్తం వ్యవసాయ వ్యయభారం పెరిగింది. ఇందుకు తగినట్టుగా ఉత్పత్తుల ధరలు మాత్రమే పెరగడంలేదు. ఇదీ చెరకు రైతుల వాదం.

ఇంతేకాదు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో చెరకు కొనుగోలు ధర చాలా తక్కువగా వుంటున్నది. ఆ యా ప్రాంతాల మధ్య వ్యవసాయ వ్యయం మొదలైన విషయాలలో వ్యత్యాసం దృష్ట్యా చెరకు ధరలో కొంత తేడా సమంజసమైతే కావచ్చు. కాని, ఈ సమంజసమైన తేడాను మించి తాము పండిస్తున్న చెరకునకు ధరను తక్కువగా నిర్ణయించారని, ఇందువల్ల తమకు చెరకు సాగు గిట్టుబాటు కావడం లేదని, దీని ఫలితం చెరకు ఉత్పత్తిలోకూడా కనిపిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రైతుల వాదం. కనీసం టన్నుకు 151 రూపాయల ధర అయినా ఇస్తేతప్ప తమకు చెరకు సాగు గిట్టుబాటు కాదని వారు అంటున్నారు.

రాష్ట్రాల మధ్య, ప్రాంతాలమధ్య ఇదే విధమైన వ్యత్యాసం లెవీ చక్కెర ధర విషయంలో కూడా కానవస్తున్నది. ఈ వ్యత్యాసం చాలా ఆశ్చర్యకరంగా, నమ్మశక్యం కాని విధంగా కూడా వుంటున్నది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో మిల్లులవద్ద లెవీగా తీసుకున్న చక్కెరకు చెల్లిస్తున్న ధర క్వింటాలుకు సుమారు 142 రూపాయలు. కాగా దక్షిణ బీహార్‌లో ధర 274 రూపాయల పైచిలుకు. అంటే కొంచెం తక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో కంటె రెట్టింపు ఎక్కువ. ఇంతగా కాకపోయినా, తక్కిన రాష్ట్రాలలోకూడా లెవీ చక్కెరకు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోకంటె చాలా హెచ్చుగానే ధర చెల్లిస్తున్నది. నిజానికి అన్ని రాష్ట్రాలలోకి ఆంధ్రప్రదేశ్‌లోనే లెవీ చక్కెర కొనుగోలు ధర తక్కువ. ఇది అన్యాయం కాదా? ఇంత వ్యత్యాసం ఎందువల్ల? ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులనుబట్టి కొద్ది పాటి తేడా సమంజసం కావచ్చుగాని, ఇంత విపరీతమైన వ్యత్యాసాన్ని ప్రభుత్వం ఎందుకు అనుమతిస్తున్నది?

అసలు ఈ లెవీ పద్ధతిని, రెండు రకాల ధరల పద్ధతిని రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ రైతులు కోరుతున్నారు. ఈ కోర్కెకు మొన్న విజయవాడలో జరిగిన చెరకు రైతుల మహాసభలో కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ కూడా తమ సుముఖతను వెల్లడించారు. ఇటు వినియోగదారుల ప్రయోజనాలను, అటు మిల్లుల ప్రయోజనాలను కాపాడడానికి పదేళ్ళనాడు ఈ రెండు రకాల ధరల పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాని, ఇందువల్ల తమ ప్రయోజనాలు దెబ్బతిన్నవని రైతులు అంటున్నారు. ఇంతేకాక, ఈ పద్ధతివల్ల పట్టణ ప్రాంతాలలోవారికి ప్రయోజనం కలిగింది గాని, గ్రామాల ప్రజలకు ఏమీ లాభించలేదన్న విషయం కూడా నిజమే. అయితే, ఇందుకు కారణం సరైన పంపిణీ వ్యవస్థ లేకపోవడం, అవినీతి మాత్రమే.

ఇప్పుడు మొత్తంగా లెవీ పద్ధతిని, రెండు రకాల ధరల పద్ధతిని రద్దుచేస్తే చక్కెరధర ఎవ్వరికి అందుబాటులోలేకుండా ఇతర నిత్యావసర వస్తువుల ధరల వలెనే పెరిగిపోదా? ఇదేసమయంలో చెరకు ధర పెంచడానికి కేంద్ర మంత్రి తమ విముఖతను వ్యక్తంచేశారు. చెరకుధర పెంచితే ఉత్పత్తి పెరుగుతుంది. ఇందువల్ల చక్కెర ధర తగ్గడానికికూడా అవకాశం వుంటుంది కదా?

ఏమైనా, చెరకు రైతులు, చక్కెర మిల్లులవారు, వినియోగదారులు—ఈ మూడు వర్గాలవారి ప్రయోజనాలను సమన్వయం చేస్తూ ఒక సమగ్రమైన విధానాన్ని రూపొందించడం ముఖ్యం. కేంద్ర ప్రభుత్వం త్వరలో ఈ విషయమై ఒక నిర్ణయానికి రాగలదని ఆశించాలి.

శ్రీ ఉదయశంకర్

సోమవారంనాడు కలకత్తాలో ప్రఖ్యాత భారతీయ నాట్యాచార్యుడు శ్రీ ఉదయశంకర్ అస్తమయంతో భారతీయ నాట్య ప్రపంచం ఎంతగానో పేదవడింది.

భారతీయ నాట్యరీతికి ఆధునిక రూపమిచ్చి, దానికి పాశ్చాత్య ప్రపంచంలో ఒక గౌరవాన్ని—ఒక ఆకర్షణను—కూర్చినవాడు శ్రీ ఉదయశంకర్. సాహితీ ప్రపంచంలో ఒక టాగోర్‌కు, చలనచిత్ర జగతిలో ఒక సత్యజిత్‌రాయ్‌కి, తత్వశాస్త్ర రంగంలో ఒక రాధాకృష్ణన్‌కు అంతర్జాతీయంగా ఎంతటి ప్రఖ్యాతి కలదో నాట్య రంగంలో అంతగా ఖ్యాతిని గడించినవాడు శ్రీ ఉదయశంకర్.

సంప్రదాయ సిద్ధమైన భారతీయ నాట్యరీతిని ఆయన ప్రక్కదారులు త్రొక్కిస్తున్నాడని కొందరు సనాతన విమర్శకులు తనను ఆడిపోసుకున్నా, ఆయన లెక్కచేయలేదు. ఆధునిక దేశకాలమాన పరిస్థితులను ఆకళింపు చేసుకుని, తదనుగుణంగా కొత్త రూపురేఖలు దిద్దుకోనిదే భారతీయ నాట్యరీతి వర్ధిల్లలేదని, దేశావధులను అధిగమించి, పాశ్చాత్య ప్రపంచానికి సయితం తన ప్రత్యేకతను ప్రదర్శించలేదని ఆయన భావించారు. ఈ దృష్టితోనే శాస్త్రీయమైన భారతీయ రాగాలను తానే రూపకల్పన చేసిన తన స్వీయ నృత్య రూపకాలకు అనుగుణంగా ఒదిగేటట్టు ఆయన చేయగలిగాడు. ఆయన ఈ వినూత్న ప్రక్రియ ఆధునిక ప్రాచ్య, పాశ్చాత్య నృత్య విమర్శకుల ప్రశంసలు పొందగలిగింది.

జాతి, మత, దేశావధులను అధిగమించి నట్టిది శ్రీ ఉదయశంకర్ కళాసేవ. ప్రఖ్యాత రష్యన్ నర్తకి అనా పావ్లోవాతో కలిసి, ఆయన నాట్యప్రపంచంలో జరిపిన జైత్రయాత్రభారతీయనృత్య రీతికి ఒక స్వర్ణయుగం. తానే రూపొందించిన "రాసలీల" నృత్యరూపకంలో కృష్ణుడుగా, పావ్లోవా రాధగా ప్రదర్శించిన నాట్యవిభవం ప్రాచ్య, పాశ్చాత్య రసజ్ఞులొకాన్ని తన్మయం చేసింది.

ప్రపంచ వేదికలో భారతీయ నృత్యరీతిని ఉన్నతోన్నత శిఖరాలకు కొనిపోయిన శ్రీ ఉదయశంకర్ అస్తమయం నృత్య ప్రపంచానికే తీరనిలోటు.

నీతిసుమాలు

జాతి సంపద అంటే పట్టు, ప్రత్తి, బంగారం ఇలాంటివి కాదు, మనుషులు.

—రిచర్డ్ హోవే.

పసుపుపంట నుంచి హెచ్చుదిగుబడి సాధించే పద్ధతి

పసుపు పంటకు దిగుబడి చెందిన దుంపజాతి. ప్రస్తుతకాలంలో దీని వినియోగం పెరిగింది. పసుపును వివిధ రకాల రంగులు తయారుచేయడానికి, ఔషధంలోనికి ఉపయోగిస్తున్నారు. పసుపు పంటకు ఇసకలేని నల్లనేలలు, ఇసుకతో కూడిన గరపనేలలు శ్రేష్ఠం. పసుపు పంటకు చవిటి భూములు, ఇసక నేలలు పనికిరావు. పసుపు పంటకు భూమిని ఎన్నుకునే ముందు ముదుగుపిట్ట పదుపాయం ముఖ్యంగా చూసుకోవలెను.

ముదుగుపిట్ట పదుపాయం లేని భూమి పసుపు పంటకుపనికిరాదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతంఅయిదు రకాలుసాగుచేస్తున్నారు. 1. దుగ్గిరాల, 2. పేకూరుపేట 3. మగుణతామ 4. అర్మూరు, 5. కస్తూరి. మొదటి మూడురకాలు గుంటూరు, కృష్ణా, కడప, కర్నూలు జిల్లాలకు తగివున్నాయి. అర్మూరు, తెలంగాణా ప్రాంతాలలో సాగు చేసే మధ్యకాలపు పంట. పశ్చిమ గోదావరి జిల్లాలో స్వల్పకాలపు కస్తూరి రకం అనువయినది. దీనిని మే నెల నుంచి డిసెంబరు వరకు సాగుచేసి మరల జనవరి నుంచి ఏప్రిల్ వరకు స్వల్పకాలపు వరివంగడాన్ని దాన్వా వరిగా సాగుచేస్తున్నారు.

భూమిని తయారుచేసే పద్ధతి

ఏప్రిల్, మే నెలలలో పొలానికి ఎకరానికి 20 నుంచి 25 బండ్లు బాగుగా చీకిన పశువుల ఎరువు గాని, కంపోస్టుగాని వేసి పొలాన్ని అయిదారు పొర్లు బాగా దున్నాలి. ఆఖరి దుక్కిలో పొలం పొరాన్నిబట్టి, స్వభావాన్నిబట్టి ఎకరానికి 150 నుంచి 200 కిలోల సూపర్ ఫాస్ఫేటు, 200 నుంచి 250 కేజీల అమోనియం సల్ఫేటు గాని వేసి, 30 నుంచి 50 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ బాగా కలియదున్నాలి. ఐదు నెలలైనచో పొటాష్ మోతాదు కొంచెం తగ్గించాలి. ఈ కార్యక్రమమంతా పూర్తియేసరికి భూమి బాగా కాలి వుంటుంది. అపుడు కంపతొలి భూమిని సమతల మయేట్టు చూడాలి.

సాధారణంగా కస్తూరిని తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏర్పడు పాయింట్ల వద్దతోనే ఏప్రిల్ ఆఖరు వారంలోకాని, లేక మే నెల మొదటి వారంలోకాని, నాటుతారు. పశ్చిమ గోదావరి జిల్లాలో పసుపును "మార్పుచేసి తోడెసాలు పద్ధతి"లో 120 సెంటిమీటర్ల (నాలుగు అడుగులు) వెడల్పున పొలమంతా బాగలిలో పొళ్ళను ఏర్పరుస్తారు. పొలాలు—పొలాలు మధ్య వున్న భూమిలో మొక్కకు-మొక్కకు 20 సెంటిమీటర్లు (ఎనిమిది అంగుళాలు) దూరంలో తొలికలతో నాటెదరు. ఆ విధంగా నాటినచో దిమ్మకు ఖాళీగు వరుసలలో మొక్కలు పట్టుతాయి. ఈ విధంగా దిమ్మపై మొక్కకు మొక్కకు ఎటు చూసినా 20 సెంటిమీటర్లు (ఎనిమిది అంగుళాలు)వుండునట్లు తొలికలతో నాటాలి. పై విధంగా బోదెలను ఏర్పరచిన తరువాత పొలం ముదుగు వాలునుబట్టి, పొలం వెడల్పునుబట్టి 10 మీటర్ల దూరానికి ఒకటిచొప్పున సాళ్ళకు అడ్డంగాముదుగు పోవుటకు వాలునుబట్టి 5 సెంటిమీటర్ల వెడల్పుగల ఊట బోదెలు చేయాలి.

పసుపునాట్లు కడప, తెలంగాణా ప్రాంతాలలో జూన్ నెలలో వేస్తారు. గుంటూరు జిల్లా జులై నెలలో, కృష్ణాజిల్లా ఆగస్టు నెలలో పసుపుతోటలు నాటుతారు. దుగ్గిరాల రకం జులైనెల మధ్య కాలంలో నాటిన మంచి దిగుబడి ఇస్తుంది. సాధారణంగా విత్తనపు దుంపలను నాగలి వెనుక సాలులో నాటి మట్టితో కప్పుతారు దుగ్గిరాల ప్రాంతంలో సాలుకు-సాలుకు 46 సెంటిమీటర్లు. మొక్కకు మొక్కకు 23 సెంటిమీటర్లు, తెలంగాణా, కడప ప్రాంతాలలో సాలుకు-సాలుకు 30 సెంటిమీటర్లు. మొక్కకు-మొక్కకు 15 సెంటిమీటర్లు దూరం ఉండునట్లు నాటుతారు.

విత్తనపు ఎన్నిక

పసుపు విత్తనం ఎన్నికలో కూడా శ్రద్ధవహించాలి. ఆకుమచ్చ తెగులు, దుంప కుళ్ళు లేకుండా ఉన్న పొలం నుంచే విత్తనాన్ని ఎన్నికచేయాలి. మంచి రంగు, మంచి ఆకారం, మంచి ఉరవుగల కొమ్ములను ఎకరానికి 800 కేజీల నుంచి 1100 కేజీల వరకు (మూడు నుంచి నాలుగు, పుట్లు) ఏరుకొనాలి. విత్తనాన్ని నాటేముందు 0.5 శాతం "సెరిసాన్ వెట్" ద్రావణంలోకాని లేక ఒక బొన్సు 10 గాలన్ల నీటిలో కలిపిన "మెర్క్యులిన్" ద్రావణంలోగాని మంచి పదిహేను నిముషాలుంచి నాటాలి. ఈ విధంగా చేయడం వలన దుంప కుళ్ళు, ఆకు మచ్చ తెగుళ్ళు రావు ఒక వేళ ఈ రెండు రసాయనాలు దొరకనిచో ఆగలాల్ అనే మందులోనైనా మంచి నాటవచ్చు.

నాటడం పూర్తయిన తరువాత చేనుకు నీరు పెట్టి వెంటనే నీరు బైటకు పోవునట్లు చేయాలి. అయిదు ఆరు రోజులలో చేను పదునుకు వచ్చిన తరువాత మూడు, నాలుగు అంగుళాల లోతున నాగలి సాళ్ళలోని మట్టిని త్రవ్వి దిమ్మపైకి వేసి నాటిన పసుపు కప్పేటట్టు సమానంగా పరచాలి. నాటిన పదిహేను రోజులకు కలుపుతీసి దిమ్మలపై పైపాటు చేయాలి. నాటిన ఒకటి రెండు నెలలలో మొలకవస్తుంది. తల్లి దుంపఅయినచో త్వరగా మొలక వస్తుంది. చిల్లదుంప అయినచో రెండు నెలలలో పూర్తిగా మొలకవస్తుంది. పూర్తిగా మొలకవచ్చిన తరువాత ఎకరానికి 150 కేజీల అమోనియం సల్ఫేటు, 50 కేజీల అమోనియం సల్ఫేటు (28:28:0), 50 కేజీల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్‌వేసి మొక్కల మధ్య పైపాటు చేయాలి.

ఈ విధంగా చేసిన తరువాత సాళ్ళవెంబడి నీరుపెట్టి దిమ్మలు పిల్చుకొనేటట్టుచేసి, నీరు విడగొట్టాలి. అవసరమైనప్పుడల్లా కలుపుతీస్తూ 10-15 రోజుల వ్యవధిలో అవసరమైనప్పుడు నీరు పెట్టాలి. లేనిచో ఇసక తగిలి దుంప కుళ్ళిపోతుంది. నాటిన మూడవ నెలలో సాళ్ళ లోతును బట్టి మరొకసారి గడ్డ పలుగుతో త్రవ్వి దిమ్మలపై వేయాలి. నాటిన నాలుగు అయిదవ నెలలో మరొకసారి వంద కేజీల అమోనియం సల్ఫేటు (20 కేజీల నత్రజని) 50 కేజీల మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ (30 కేజీల పొటాష్) వేసి పైపాటు చేసి నీరు పెట్టాలి.

ఈ క్రింద సూచించిన విధంగా కూడా ఎరువులు వాడి ఎక్కువ దిగుబడి పొందవచ్చు. ఆఖరి దుక్కిలో హెక్టారు భూమికి 25 ఎకరాలు 500 కిలోగ్రాములు ఆముదపు పిండితో 60-70 కిలోగ్రాములు భాస్వరికామ్లం 25 కిలోగ్రాములు పొటాష్ ఇచ్చే రసాయనికపు ఎరువులు వేయాలి. మొక్క నాటిన రెండు నెలలకు 500 కిలోగ్రాముల వేరుశనగ పిండితో 25 కిలోగ్రాముల నత్రజని, 50 కిలోగ్రాముల పొటాష్ ఇచ్చే రసాయనికపు ఎరువులు వేసి మట్టిలో కలియబెట్టాలి. మరల పసుపుతోట నాటిన నాలుగు నెలలకు 500 కిలోగ్రాముల వేరుశనగ పిండితో 15 కిలోగ్రాముల నత్రజని, 50 కిలోగ్రాముల పొటాష్ ఇచ్చే రసాయనికపు ఎరువులు వేసి మట్టిలో కలియబెట్టాలి. ఎరువులు వేసిన తక్షణం పైచిక నీరుపెట్టి పెంచాలి.

—శ్రీ గోనా రామారావు

పాడి పంటలు

రష్యా పట్ల యూరోపియన్ కమ్యూనిస్టులలో వచ్చిన మార్పు

అంతర్జాతీయ కమ్యూనిజాన్ని గురించి ఇప్పుడెవరూ మాట్లాడడంలేదు. జాతీయపు కమ్యూనిస్టుపార్టీలు తమ దేశావసరాల దృష్ట్యా వంతాను, ఎత్తుగడలను మార్చుకుంటున్నాయి. దీనివలన ఇన్నాళ్ళుగా అంతర్జాతీయరంగంలో ఆధిపత్యం వహిస్తున్న సోవియెట్ యూనియన్ పలుకుబడి, ఖ్యాతి బాగా దెబ్బతింటున్నాయి.

ఇటీవల వచ్చిన మార్పులలో చాలామందికి ఆశ్చర్యాన్ని కలిగించినది యూరోపియన్ కమ్యూనిస్టుపార్టీల తిరుగుబాటు. అవి అనుసరిస్తున్న వంతాకే పేరు "యూరో కమ్యూనిజం" అని కొత్త పేరు వచ్చింది. ఇందులో ప్రధానంగా పేర్కొనదగినవి ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్ దేశాల కమ్యూనిస్టు పార్టీలు. వీటి దోరణిని బలపడుతూ ఇటీవలనే జపాన్ కమ్యూనిస్టు పార్టీ కూడా ప్రకటనలు చేసింది.

యూరిప్‌లో ఇంకా గ్రేట్ బ్రిటన్, జర్మనీ, స్వీడన్, హాలెండ్, గ్రీస్ పార్టీలు కూడా యూరో కమ్యూనిజానికి మద్దతుఇస్తున్నాయి. ఆస్ట్రేలియా పార్టీ కూడా వీటితో చేరింది.

కమ్యూనిస్టు సమాజ స్థాపనకు కార్మికవియంత్రిత్వం అవసరం లేదని, విప్లవం ఒక్కటే మార్గంకాదని ఈ యూరో కమ్యూనిజంలోని తిరుగుబాటు సారాంశం. అంటే మార్క్సిస్టు మూలసూత్రాలకే వీరు ఎసరు పెట్టారన్నమాట.

ప్రాంతీ వియంత్రిత్వంనుంచి నల్లబెయేళ్ళ అనంతరం బయటపడిన స్పెయిన్‌లో ప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగితే, కమ్యూనిస్టుపార్టీకి మూడు శాతం ఓట్లు మాత్రమే లభించాయి అయినప్పటికి, సోవియెట్ ఆజ్ఞాయిసీకి తీవ్ర విరసవ తెల్పుతూ స్పెయిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సెనార్ కారిల్లో వ్రాసిన యూరో కమ్యూనిజం పట్ల సోవియెట్ యూనియన్ చాలా ఆగ్రహాన్ని వెల్లడించింది. లోపల చిరకాలంగా పుడుకుతున్న ఆవేశం దీనితో బయటపడింది

ఫ్రెంచి పార్టీ 1968 నుంచి తన సోవియెట్ వ్యతిరేకతను వెల్లడిస్తూ వచ్చింది. దీనికి జీన్‌పాల్ సార్త్రా ఆధ్వర్యం వహించాడు. ఇటీవల లెఫ్టెనెంట్ ప్రాన్స్ వచ్చి కూడా కమ్యూనిస్టు పార్టీ నాయకులనే వారిని చూడకుండా రావడం తటస్థం చిందంటే వ్యవహారం ఎంతవరకుపోయిందో వూహించవచ్చు.

అధికారేతరపు పార్టీలలో ఇటలీ పార్టీ చాల పెద్దది. పలుకుబడి గలది కూడా. వీరు ఇటలీలో సంకీర్ణ ప్రభుత్వంతో సహకరించడానికి సంసిద్ధమయ్యారు. అంతేకాక, "నాటో"లో చేరడానికికూడా సుముఖత వ్యక్తం చేశారు. కమ్యూనిజాన్ని అణిచిపెట్టడానికి ఉద్దేశించిన "నాటో"లో ఇటలీపార్టీ అధికారంలోకి వస్తే చేరతాననడం విధ్వంసకరంగా కనిపించినా, జాతీయపు కమ్యూనిజానికి అదొక మచ్చుతునకగా భావించవచ్చు.

తకోసోవాకియాపై సోవియట్ యూనియన్ దాడిచేసినప్పటినుంచి చాలా కమ్యూనిస్టు పార్టీలు తమ నిరసన తెలియపడుతూ వచ్చాయి

ఇప్పుడు టలోను అటు సోవియెట్ యూనియన్, ఇటు చైనా ఆహ్వానించి నిరాజనం పట్టరాన్న అంతర్జాతీయపు కమ్యూనిస్టు రాజకీయాలలో మరొక మలుపు అనవచ్చు. ఈ సంఘటన వలన ఇన్నాళ్ళుగా చైనాతో స్నేహంగా వుంటున్న అల్బేనియా రెంకెలువేస్తూ తన ఆగ్రహాన్ని వ్యక్తంచేసింది.

భారత కమ్యూనిస్టు పార్టీలపై ఈ మార్పుల ప్రభావం ఎలా వుంటుందో చూడాలి. సి.పి.ఐ. ప్రసిడెంట్ సోవియెట్ యూనియన్ పక్షంగా మాట్లాడుతున్నది గదా! సి.పి.ఎం.అటు చైనాకు, ఇటు రష్యాకు దూరంగా కేవలం భారతీయ పార్టీగా పరిణమించక తప్పనిస్థితి ఏర్పడుతున్నది సి.పి.ఎం.ఎల్ పక్షాలు ఇన్నాళ్లుగా-అంటేమావోవున్నంత కాలం చైనాను ఆరాధ్యదైవంగా స్వీకరిస్తూ వచ్చాయి. ఇప్పుడు హువా, టెంగ్‌లు వచ్చి మావో విధానాలను తిరిగదోడి, సిద్ధాంతాలకంటె జాతి ప్రాధాన్య మంటున్నారు.

కమక సి.పి.ఎం.ఎల్, వర్గాలు చైనా పట్ల ఎలావుంటాయో చూడవలసివుంటుంది.

ఏమైనా ఒక్కటిమాత్రం కాయం. మార్క్సిజంలో వున్న కొన్ని మూలసూత్రాలు ఇప్పుడు ఆచరణ సాధ్యం కావటంలేదు. అంతమాత్రాన మార్క్సిజానికే తిలోదకాలిచ్చారని భావించరాదు. ఆ మాట కొస్తే యూరో కమ్యూనిజం అంటే అధికారం చేపట్టడానికి ఎత్తుగడ అనే వాదన కూడా లేకపోలేదు. సామాజికంగా వస్తున్న మార్పులతోపాటు మార్క్సిజంలో మార్పు చేసుకుంటే తప్పు లేదు. ఏదీ పవిత్రం కాదు. ఈ సత్యాన్ని యూరోపియన్ కమ్యూనిస్టు పార్టీలు గ్రహించాయి.

—శ్రీ ఎస్. ఇన్నయ్య

ప్రజాస్వామ్య ధర్మాలపై మాట్లాడే నైతికపు హక్కు కాంగ్రెసుకు వున్నదా?

ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించివేసి, పత్రికలపై సెన్సార్‌షిప్ విధించి ప్రతి పౌరులకు ఎలువంటి స్వాతంత్ర్యం లేకుండాచేసి నాయకులను జైళ్ళలో బంధించి ప్రజాస్వామ్య విలువల మనుగడకే విఘాతం కల్పించి, నియంతృత్వ పాలన సాగించిన కాంగ్రెసు నాయకులు నేడు ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పత్రికలకు స్వేచ్ఛ ప్రసాదించి పెట్టి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించిన జనతా ప్రభుత్వానిది నియంత్రిత్వ విధానమనిఆరోపించడంవిడ్డూరం, హాస్యాస్పదం.

కాంగ్రెస్ హయాంలో బలహీన వర్గాలపై జరిగిన దారుణకృత్యాలను విస్మరించి, ఇప్పుడు జరుగుతున్న ప్రతి చిన్న పంపుటను కొండంతచేసే వారు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

ఒకప్పుడు ధరల స్థిరీకరణకై ప్రతిపక్షాలుచేసిన ఆందోళనలను దేశ విద్రోహ చర్యగా పరిగణించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అధికధరలకు విరసనగా తాము ప్రారంభించిన ఉద్యమాన్ని దేశసేవగా పేర్కొంటున్నారు. ఇది ఎంతటి రాజకీయపు ఎత్తుగడో వూహించవచ్చు.

ఒకవైపు తమ సంస్థలోనే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మృగ్యమైనవని కాంగ్రెసు నాయకులు కొందరు అంటుంటే దాని వలనే పార్టీలో సంక్షోభం ఏర్పడివుంటే, మరొకవైపు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గురించి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ గురించి కొందరు కాంగ్రెసు నాయకులు మాట్లాడడం హాస్యాస్పదం ఎన్నో ఎమర్జెన్సీ ఘాతుకాలకు బాధ్యులైన కాంగ్రెసు నాయకులు, నేడు ప్రజానాయకులుగా ప్రజాసేవకు అర్హులా? ప్రజాస్వామ్య విలువల మనుగడకే విఘాతం కల్పించి నేడు ప్రజాస్వామ్య విలువలను గురించి మాట్లాడే అర్హత, నైతికపు హక్కు వారికి వుందా?

కామినేని పాపారావు, పొన్నుగుపాడు, గుంటూరుజిల్లా

జన వాక్యం

వాల్తేరు స్టేషన్‌లో ఫలహారశాలల దుస్థితి

వాల్తేరు రైల్వే స్టేషన్‌లో ఫలహారశాలల నిర్వహణ ఎంతో అధ్వాన్నంగా వుంది ఫలహారశాలలో ఎప్పుడు మురికిగా, ఎంతో అసహ్యంగా, అపరిశుభ్రంగా వుంటాయి. ఎక్కడచూసినా వేల సంఖ్యలో ఈగలు తాండవిస్తుంటాయి. ప్రధాన ఫలహారశాలలో ఎప్పుడూ దుర్వాసన వస్తుంటుంది.

కప్పు కాఫీకి యాభై పైసలు పెట్టినా అవి వెడినీళ్ళ మాదిరి తప్ప, ఏమాత్రం రుచి, పచి లేకుండా వుంటున్నాయి ఫలహారాలు, చెట్నీలు కూడా ఏమాత్రం రుచికరంగా లేకపోవడంఅటుంచి, ఎంతో అపరిశుభ్రంగా నిర్లక్ష్యమైన మోతాదును బాగా తక్కువగా వుంటున్నాయి. కూర్చుని ఫలహారం సేవించడానికి కూడా తగిన వసతి ఏర్పాట్లు లేవు

హార్బర్ షెడ్ వద్ద చేపల పార్శిలు దర్వాలనుంచి నిరంతరం దుర్గంధపూరితమైన నీరు నంతతి ధారగా అలా ప్రవహిస్తూనే వుంటుంది. అక్కడ ఈగలు విపరీతంగా ముసురు తుంటాయి. ప్రయాణికులు ఆ దుర్గంధాన్ని భరించక తప్పదు వాల్తేరు స్టేషన్ నుంచి రోజూ ప్రయాణంచేసే వాడిని కావడంవల్ల నాకు పై విషయాలన్నీ అనుభవ పూర్వమైనవే.

అధికారులు ఈ విషయంలో పూర్తిగా అశ్రద్ధకనబడుతున్నారు. ఇకపైనైనా ఈ అధ్వాన్న పరిస్థితి చక్కబడే విధంగా తగిన చర్యలు గైకొనవలసిందని, ఇందుకు పంబంధించిన అధికారులకు విజ్ఞప్తిచేస్తున్నాను. ఎస్.టి.పి.వి. కూర్మాచార్యులు, అధికార భాషా కమిషన్ పర్యటకుడు శ్రీ కూర్మం

కృష్ణపట్టణం రేవు అభివృద్ధి

ఆంధ్రుల చిరకాల వాంఛితమైన గుంటకల్లు రైల్వే డివిజన్‌ను సౌత్ సెంట్రల్ రైల్వేలో కలపడం ఎంతో ముదావహమైన విషయం.

రాయలసీమ జిల్లాలలో ఉత్పత్తి అయ్యే సరకులన్నీ మద్రాసు రేవునుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేయడాన్ని నిలిపివేసి, నెల్లూరు పట్టణాన్ని కృష్ణ పట్టణం రేవు నుంచి జరిపించడం రాష్ట్రపు ఆర్థికాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధికి దోహదకారి కాగలదు

ఇందుకొసం ప్రపంచ బ్యాంకు సిడులలో కృష్ణ పట్టణం రేవు అభివృద్ధి పరచడం, ఎప్పుడో సర్వేచేసి, నల్పబెచిన నెల్లూరు—మైదుకూరు రైల్వే లైన్ లింక్ లైనుగా నిర్మించడం ముఖ్యావసరాలని ప్రభుత్వం గుర్తించగోరుచున్నాను.

సేగు వెంకట కృష్ణమల్లిఖార్జునం, చిరిశ.

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో ఖాళీగా వున్న స్థానం భర్తీ

మన ప్రభుత్వం స్థాపించిన "అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్"కు మూడవ మెంబరు విషయంలో ఏర్పడ్డ ఖాళీని నింపకపోవడం వలన చాల కేసులు అపరిష్కృతంగా వుండిపోయాయి. ఉద్యోగులకు నిరాశ. నిస్పృహలు కలుగజేయడం అవసమజసంకాదా! ఆలస్యంగా కేసులు పరిష్కరించడం వలన న్యాయానికి బదులు అన్యాయమే ఎక్కువగా వాటిల్లుతుంది. కావున, ఇప్పటికైనా ఈ ఖాళీని భర్తీచేయాలని మనవి.

అ. వసుందర, కాకినాడ.

అలీపురం దేవస్థానం అగచాట్లు

నెల్లూరికి సమీపానవున్న అల్లిపురంలోని శ్రీ వీరాంజనేయులు దేవస్థానం భూములను అటు ట్రస్టీలకు ఇవ్వక, ఇటు దేవస్థానపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు పెంచ చేయక వున్నాయి. ఏడాదినుంచి జీతాలు రావడంలేదు. మూసెకు కూడా ఎబ్బందులు ఇవ్వడంలేదు. అర్చకులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. దేవునికి నైవేద్యం పెట్టడానికి కష్టంగా వుంది. దీని విషయమై దేవస్థానపు కమిషనర్ తగుచర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఎస్. పదాశివరావు, అల్లిపురం, నెల్లూరుతాలూకా.

ఒంగోలు—దోర్నాల బస్సు సౌకర్యం

ప్రకాశం జిల్లాకు దోర్నాల మారుమూలలో వున్నది. దోర్నాల నుంచి ఒంగోలుకు పోవడానికి సరాసరి బస్సులు లేవు దోర్నాల చుట్టుప్రక్కగ్రామాల నుంచి ఆఫీసు పనులకు ఒంగోలు వెళ్ళడానికి బస్సులు లేవు కాబట్టి ఒంగోలు నుంచి దోర్నాల నైటుహాల్టుచేసే ఉదయం 6 గంటలకు బయలుదేరితే ఒంగోలు వెళ్ళి ఆఫీసు పనులు చూసుకోవడానికి అనుకూలంగా వుంటుంది కావున ఈ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

జి. బీమారెడ్డి, చిన్నదోర్నాల, మార్కాపురం తాలూకా.

జగిత్యాల లైబ్రరీ నిర్వహణలో అవకతవకలు

అరవైవేల జనాభాగల జగిత్యాల పట్టణంలో లోకల్ లైబ్రరీ ఉన్నది. కాని, దానిని వారానికి రెండు రోజులు మాత్రమే తెరుస్తారు. ఆ రెండు రోజులలోకూడా వేళాపాళా వుండదు. దిపాజిట్ కట్టినవారికి పుస్తకాలు సక్రమంగా పంపిణీ చేయరు. కావున ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొనాలని కోరుతున్నాను.

జె. సుధాకరరాజు, బి. వెంకటేశం, జగిత్యాల, కరీంనగర్ జిల్లా

1977 సెప్టెంబర్ 27 మంగళవారం	1977 సెప్టెంబర్ 28 బుధవారం
శ్రీ వింగళ నామ సంవత్సర భాద్రపద శు॥ పౌర్ణమి: మ॥ 1-01 ఉత్తరాభాద్ర: రా॥ 1-15 వర్జ్యం: ఉ॥ 10-54 నుంచి 12-11 వరకు	శ్రీ వింగళ నామ సంవత్సర భాద్రపద బ॥ పాడ

గ్రామీణ, వ్యవసాయాభివృద్ధికై దశసూత్ర కార్యక్రమానికి త్వరలో రూపకల్పన

—రైతు సమాఖ్య మహాసభలో శ్రీ భానుప్రతాప్‌సింగ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబర్ 25 — దేశంలో వివిధ రైతుసంఘాలు తమ కోర్కెల సాధనకై సంఘటితం కావాలని కేంద్ర ఆహార, వ్యవసాయ నీటిపారుదల శాఖల సహాయ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ నేడిక్కడ రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నేటి మధ్యాహ్నం జరిగిన రాష్ట్ర రైతు సమాఖ్య మహాసభలో శ్రీ భాను ప్రతాప్‌సింగ్ ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

"ఈ దేశం సమస్యల పుట్ట. ఈ సమస్యల పరిష్కారానికి రైతు వాణి ముక్త కంఠంతో వినిపించాలి"ని అంటూ. నోరు గల పట్టణ ప్రాంతాలకు అన్ని వసతులు కల్పించి, గ్రామీణ ప్రాంతాలను నిర్లక్ష్యం చేసిన పూర్వపు కాంగ్రెస్ ప్రభుత్వ విధానం తిరిగి తలెత్త కూడదని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.

జనతా ప్రభుత్వం పాలనలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని అన్ని రైతు సంఘాలను ఐక్యం చేయాలని ఆయా ప్రతినిధులను ఢిల్లీకి పిలిపించగా, జాతీయ సమన్వయ కమిటీ ఏర్పడిందని. తదుపరి వారి ప్రతిపాదన పైనే దేశంలోని అనేక రైతు సంఘాలకు అనుబంధంగా న్యూఢిల్లీ కేంద్ర స్థానంగా రైతు సమాఖ్య ఏర్పడిందని, మిగిలిన రైతు సంఘాలుకూడా ఈ సమాఖ్యకు అనుబంధం కావాలని శ్రీ భాను ప్రతాప్‌సింగ్ ఉద్ఘాటించారు.

సాగుకట్టు ప్రాతిపదికపై వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించరాదని ఉత్పత్తికి రైతులకు లభించే ధరలు, ఇతర వస్తువులకు రైతులు చెల్లించే ధరల ప్రాతిపదికపై వ్యవసాయోత్పత్తుల ధరలను నిర్ణయించాలని శ్రీ సింగ్ అన్నారు. వ్యవసాయాభివృద్ధికి, గ్రామీణాభివృద్ధికి తాము పది సూత్రాల కార్యక్రమం రూపొందించామని, ఈ కార్యక్రమం అమలుకు పార్లమెంటరీ కమిటీ సమావేశంలో అధిక సంఖ్యాకులు సుముఖత వెల్లడించారని, త్వరలో అహ్మదాబాద్‌లో జరిగే జనతా కేంద్ర కార్యవర్గ సమావేశంలోదానికి తుదిరూపు కల్పించగలమని ఆయన అన్నారు.

రాజకీయవాదులు గ్రామాలలో వివిధ వర్గాల మధ్య భేదాలు కల్పిస్తారని, అందు ఎల్ల అన్ని వర్గాలు సమైక్యతతో వ్యవహరించి, వందలాది కోర్కెలు కోరకుండా, ఇక్కడి కార్యక్రమంతో ప్రభుత్వం దృష్టి వాకర్షించాలని మంత్రి హితవు చెప్పారు.

అమెరికాలోవలె మన దేశంలో కార్మికులను "పారం హెల్పర్" అనే పదంతో పిలుస్తూ, వారి పాన్నిహిత్యాన్ని పొందాలని ఆయన కోరుతూ. జనతాపార్టీ గ్రామసీమలలోని పేదప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తుందని శ్రీ భాను ప్రతాప్ సింగ్ అన్నారు.

భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం గురించి ఆయన ప్రస్తావిస్తూ, దేశంలో సాగులో వున్న భూమిలో ఒకశాతం కూడా అదనపు భూమి లభించదని పరిస్థితులలో, భూమిలేని పేదలకు భూమి పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ పలె జనతా ప్రభుత్వం వంచించిందని. వారికి గ్రామాలలో ఇతర ఎద్దతుల ద్వారా ఉపాధికల్పనకు కృషిచేస్తామని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రణాళికతో నిమిత్తం లేకుండా పరిమితి లేకుండా గ్రామాల అభివృద్ధికి నిధులు సమకూర్చడానికై తాము ఒక పథకం రూపొందించామని, రాష్ట్రంలో రోడ్లు, చెరువులు, తదితర నిర్మాణ పథకాలు వున్నయెడల వాటికి నిధులుకై తమకు తెలియజేయాలని ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాశామని ఆయన తెలియజేశారు

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పన నిమిత్తం మరొక పథకం రూపొందించామని, వ్యవసాయానికి సంబంధించిన కార్యక్రమాలలో వారికి శిక్షణ ఇచ్చి ఉపాధికల్పిస్తామని, గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పలె కాక విద్యుచ్ఛక్తిలో దూరదృష్టి లేకపోయారని. అధిక ఋణాలు మంజూరు చేసి, వ్యవసాయం ముడిపడగకులు వున్నచోట పరిశ్రమలు ప్రారంభించడం జరుగుతుందని శ్రీ భాను ప్రతాప్ సింగ్ అన్నారు.

మహాసభకు రాష్ట్ర జనతాపార్టీ నాయకులు శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి అధ్యక్షత వహించారు.

జనతా రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు పర్దార్ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ రైతుల పరిస్థితి స్వాతంత్ర్యానంతరం దిగజారిపోయిందని. రైతాంగం సమైక్యతతో వ్యవహరించి వారి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భారత రైతు సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, జీవిత బీమాసంస్థలో చప్రాసీ ఆదాయపు పన్ను చెల్లిస్తున్న ఈ కాలంలో రైతుల దుర్భర పరిస్థితి శోచనీయమని, రైతులు కలసికట్టుగా వుండాలని కేంద్ర మంత్రి శ్రీ చరణ్‌సింగ్ కోరుతున్నారని ఆయన అన్నారు. భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం క్రింద రైతుల నుంచి స్వాధీనం చేసుకున్న భూములకు తగు నష్టపరిహారం చెల్లించాలని రైతు సమస్యల పరిష్కారానికి తాను చేసిన సూచనలు శ్రీజయప్రకాశ్ ఆమోదించారని, వచ్చే జనవరి నాటికి రైతులకు ప్యాస్ బుక్కులు జారీచేయనున్నట్లు ఆహంపాయుతమయిన ఆందోళనను ప్రారంభించాలని ఆయన కోరారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ నాగినేని వెంకయ్య స్వాగతోపన్యాసం చేస్తూ, పటిష్ఠమైన రైతు సంఘాలు లేని రైతులు ఋణగ్రస్తులై దుర్భరమైన జీవితం గడుపుతున్నారని అన్నారు

ఆహ్వానసంఘం కోశాధికారి శ్రీ వై. పిచ్చయ్య. ఆహ్వానసంఘం తరపున శ్రీ లచ్చన్న, రైతు సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎన్. రాయన్న కేంద్ర మంత్రికి స్వాగతపత్రాలు. ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ తరపున అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి రామారాయుడు, ఎన్. టి. పి. ప్యాకర్స్ అసోసియేషన్ తరపున శ్రీ ఆలూరి భాస్కరరావు, గుంటూరు పట్టణ వ్యవసాయ సంఘం తరపున శ్రీ ఎస్. కోటేశ్వరరావు ప్రభృతులు మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు.

శ్రీ దావులూరి సోమశేఖరరావు ప్రముఖుల నుంచి వచ్చిన సందేశాలను చదివారు.

శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి వందన సమర్పణ చేశారు.

జనతా నాయకులు పాత పార్టీ పేరును ఉచ్చరిస్తే జరిమానా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 25 — వాలుగు పార్టీలు ఏకమై జనతా పార్టీ ఆవిర్భవించిన కొత్తలో అందాలు చొప్పున ఎవరైనా ఒక సమావేశంలో తన పాత పార్టీ పేరును ఉచ్చరిస్తే అటువంటివారికి విచిత్రమైన పెనాల్టీ విధించేవారట.

ఉత్తరప్రదేశ్‌లో ఈవిధంగానే వారమని లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆ రాష్ట్రపు పార్టీ కన్వీనర్‌గా పనిచేసిన కేంద్ర మంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్ చెప్పారు.

నేటి ఉదయం ఇక్కడ జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ. అటువంటి వారిని సమావేశంలో వున్న వారందరికీ కాపీలు పలహారాలు తిమ్మనేవారమని, అదే జరిమానాగా భావించే వారమని ఆయన చెప్పారు.

కాగా, నేడు శ్రీ భానుప్రతాప్ సింగ్ పాల్గొన్న కార్యక్రమాలలో స్థానిక జనతా పార్టీలోని పూర్వపు జనసంఘ్ వర్గం ఎక్కడా కనిపించలేదు. జిల్లాజనతా పార్టీ నాయకులు కూడా కానరాలేదు.

శ్రీమతి గాంధితో సహా పలువురిపై దర్యాప్తు జరుగుతున్నట్టు శ్రీ చరణ్ సింగ్ ధ్రువీకరణ

జలంధర్, సెప్టెంబర్ 25 — అత్యయిక పరిస్థితిలో జరిగిన నేరాలకై దర్యాప్తు క్రింద వున్న వారిలో శ్రీమతి ఇందిరాగాంధి కూడా వున్నట్టు కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడిక్కడ స్పష్టం చేశారు.

ఎవరిపైన అయినా నేరం చేసినట్టు ప్రాథమిక సాక్ష్యాధారాలవల్ల రుజువు కావడమంటూ జరిగినప్పుడు చర్య గైకొనగలమని ఆయన అన్నారు

పరిహద్దు భద్రతా దళాల శిబిరాల సందర్శనకై శ్రీ చరణ్ సింగ్ ఇక్కడికి వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధిని "ఎప్పుడు" అరెస్టుచేస్తారని ఒకవిలేకరి ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు

"మీరు పేర్కొన్న వ్యక్తితోసహా పలువురిపై దర్యాప్తు జరుగుతున్నది. ప్రాథమికంగా నేరవిస్తారణ జరిగితే, చర్య గైకొంటాము.

కొందరిపై చర్య గైకొనడం ఇప్పటికే జరిగిందని ఆయన వివరించారు.

"అత్యయికపరిస్థితిలో అసంఖ్యాకంగా నేరాలు జరిగాయి. ఈ నెల 28 నుంచి బహిరంగ విచారణ జరపబోతున్న షా కమిషన్‌కు 50 వేల పిర్యాదులందాయని ఆయన అన్నారు

ఈ కమిషన్ విచారణలో దిగ్భ్రాంతి కలిగించే విషయాలు బయటపడగలవని ఆయన అన్నారు

అత్యయిక పరిస్థితిలో జరిగిన అత్యాచారాల విషయంలో మీసా క్రింద చర్య గైకొనడం జనతా ప్రభుత్వానికి సమ్మతం కాదని ఆయన అన్నారు.

"ప్రజా జీవితంలో విజాయితీని, న్యాయ పరిపాలనను పునరుద్ధరించాలని మేము దీక్ష బూనాము" అని ఆయన అన్నారు.

"జీవనవ్యయం తక్కువగా వుండే ఆర్థిక వ్యవస్థస్థాపనేలక్ష్యం": ప్రధాని ఉద్ఘాటన

త్రిచూర్, సెప్టెంబర్ 25— పశ్చిమ రాజ్యాలలోని విలాసవంతమైనట్టిది కాక "జీవన వ్యయం తక్కువగా వుండే ఆర్థిక వ్యవస్థ" స్థాపనే మన లక్ష్యమని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఉద్ఘాటించారు.

ఇక్కడకు పదికిలోమీటర్ల దూరంలో గ్రామీణ ప్రాంతమయిన వెల్లవిక్కరవద్ద కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం అక్కడ శ్రీ దేశాయ్ పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రతి ఒక్కరికి సరయిన ఉపాధి కల్పించడమే మన లక్ష్యం కావాలని, దానికి సరయిన ప్రతిఫలం లభించేలా చూడడం. గృహ నిర్మాణం. విద్య వంటి జీవన సౌకర్యాలు ప్రతి ఒక్కరు అనుభవించేలా చూడాలని పేర్కొన్నారు.

"ఈ లక్ష్యసాధనకై గాంధీజీ గతంలో సూచించిన సూత్రాలపై మన ఆర్థిక వ్యవస్థను ఎలా పెంపొందించుకోవాలన్నది మనం పరిశీలించాలి

దాదాపు ముప్పై సంవత్సరాల అనంతరం ఇప్పుడు మనం గాంధీజీ సూత్రాలను అనుసరిస్తున్నాము" అని శ్రీ దేశాయ్ అన్నారు.

అన్ని వస్తువుల ధరలు తగ్గాలని శ్రీ దేశాయ్ పునరుద్ఘాటించారు. "వినియోగదారుల సంఖ్య ఎక్కువ. వారిలో వ్యవసాయదారులు కూడా వున్నారు. వీరందరికి ప్రయోజనం చేకూరేలా ధరలు తగ్గాలి" అని శ్రీ దేశాయ్ నొక్కి చెప్పారు.

"ఉత్పత్తి ఇరువును తగ్గించి, ఉత్పత్తిని పెంచకపోతే ధరల సమస్యకు పరిష్కారమే లేదు. ఈ లక్ష్య సాధనకై పరిశోధనలు సాగించడం, రైతులకు శిక్షణ ఇవ్వడంపై వ్యవసాయ విశ్వవిద్యాలయాలు తమ దృష్టిని కేంద్రీకృతం చేయాలి" అని శ్రీ దేశాయ్ ఉద్బోధించారు.

రాజ్యాంగం 42వ సవరణలో ప్రజాస్వామ్య విరుద్ధ నిబంధనలు మాత్రమే తొలగించే సూచన

కొచ్చిన్, సెప్టెంబర్ 25— రాజ్యాంగం 42 వ సవరణలోని కొత్త నిబంధనల్నిటిని రద్దుచేస్తామని తాను చెప్పకాలనని, అయితే "మన ప్రజాస్వామ్య తరహాలో వ్యవరించడం పూర్తిగా విరుద్ధమైన" వాటిని తొలగించడం జరుగుతుందని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

"ఈవిషయ మంతటిని పరిశీలిస్తున్నాం" అని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధాన మిస్తూ ఆయన అన్నారు

"హానికరం కానట్టి" వాటిని అలాగే కొనసాగించడం జరుగుతుందని ఆయన వ్యక్తంచేశారు.

మంత్రిమండలి సలహాకు రాష్ట్రపతి కట్టుబడి వుండాలని నిర్దేశించిన నిబంధనను అట్టవాటిలో ఒకటిగా ఆయన ఉదహరించారు.

"నేను ఈ నిబంధనను తొలగిస్తే, రాష్ట్రపతి తనస్వమైన రీతిలో వ్యవహరించవచ్చునని అన్యాయం చెప్పవచ్చుకదా" అని ప్రధాని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరి

ఆత్యయిక పరిస్థితి విధింపుకు సంబంధించిన రాజ్యాంగ 352వ మాత్రాన్ని కొన్ని మార్పులతో జనతా ప్రభుత్వం కొనసాగించగల సూచనలు కనిపిస్తున్నాయి.

విదేశీ దురాక్రమణ లేక మొత్తం దేశంలోకాని, ఏదైనా ప్రాంతంలోకాని ప్రభుత్వంపై తిరుగుబాటు జరిగినప్పుడు ఆత్యయిక పరిస్థితి ప్రకటించడానికి అనుమతించేట్టుగా ఈ రాజ్యాంగ సూత్రాన్ని మార్చవచ్చు.

నిరంకుశాధికార వ్యామోహంతో ఏ ప్రధాని అయినా దానిని దుర్వినియోగపరచకుండా దానిలోనే భద్రతలు కల్పించవచ్చు. ఆత్యయిక పరిస్థితి ప్రకటనకు ముందుగా మంత్రివర్గామోదం పొందడమే కాక, పార్లమెంటు ఉభయసభలు మూడింట రెండువంతుల మెజారిటీతో దానిని ధ్రువీకరించాలనే నిబంధనలను దానిలోచేర్చవచ్చు.

పరిపాలనా నిబంధనలరీత్యా, చర్య గైకొన్న అనంతరం మంత్రివర్గ ఆమోదం పొందవచ్చునని శ్రీమతి ఇందిరా గాంధికి పన్నిహితులైన సలహాదారులు సలహా లివ్వగా, ఆమె తన మంత్రివర్గాన్ని సంప్రతించకుండానే 1974 జూన్ 25 వ తేదీ రాత్రి ఆత్యయిక పరిస్థితి ప్రకటించి, మర్నాడు ఉదయం మంత్రివర్గం ఆమోదం పొందారు.

పూర్వపు నిబంధన ప్రకారం దేశంలో ఏ ప్రాంతాలలోనైనా "ఆంతరంగిక కల్లోలాలు చెలరేగితే ఆత్యయిక పరిస్థితి ప్రకటించవచ్చు.

"దేశంలో ఆంతరంగిక మైన తిరుగుబాటు జరిగినప్పుడు మాత్రమే" దానిని ప్రకటించే రీతిలో నిబంధన మార్చాలని ప్రస్తుతం భావించడం జరుగుతున్నది.

విదేశ దురాక్రమణ జరిగినప్పుడు మాత్రమే ఎమర్జన్సీ ప్రకటించాలనే అభిప్రాయం కూడా వున్నది

తిరుగుబాటుతోసహా ఆంతరంగిక కల్లోలాలన్నింటిని పోలీసు బలాలు, లేక అవసరమైతే సైన్యం సహాయంతో ఎదుర్కోవచ్చునని సూచించడం జరుగుతున్నది

అన్నివర్గాల ప్రజలకు సమానంగా జీవన సదుపాయాల కల్పన

—శ్రీ భానుప్రతాప్‌సింగ్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 25 — వర్గ ప్రాతిపదికపైన గాకుండా జాతి ప్రాతిపదికపై అన్ని రంగాల వుద్యోగులు కోరికలు కోరాలని కేంద్ర ఆహార వ్యవసాయ, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధిశాఖల సహాయ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ అన్నారు

నేటి సాయంత్రం పాపీకిరాణ అసోసియేషన్ కళ్యాణమంటపంలో జరిగిన అఖిల భారత తపాలా ఉద్యోగుల యూనియన్, పోస్టుమెన్, నాల్గవ తరగతి ఆంధ్రా సర్కిల్ సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు

దేశంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగుల అన్ని వసతులలో బేధాలు నశించాలని ఆయన అన్నారు.

పదవులలో వున్నవారికి అన్ని వసతులు లభిస్తూ, సామాన్య ప్రజలకు అన్ని వసతులు లేకుండా వుండడం దారుణమని, ఈ విధమైన తారతమ్యం లేకుండా, రైతు కూలి శ్రేయోరాష్ట్రం స్థాపనకై జనతా పార్టీ జాతీయ వేతన విధానాన్ని రూపొందిస్తున్నదని శ్రీ సింగ్ వెల్లడించారు. తపాలా ఉద్యోగస్తులు కోరిన కోర్కెలను ఆశాఖ మంత్రికి నివేదించగలనని మంత్రి వుద్యోగస్తులకు హామీ ఇచ్చారు. మంత్రి ఆంగ్ల ప్రసంగాన్ని డాక్టర్ శివాజి తెలుగు చేశారు.

పభకు ఆంధ్ర సర్కిల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. ముత్యాలు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర జనతాపార్టీ ఉపాధ్యక్షులు పర్దార్ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ, జనతాపార్టీ తంతితపాలా శాఖోద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయగలదని హామీ ఇచ్చారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ యలమంచిలి శివాజీ స్వాగతోపన్యాసం చేస్తూ, ఆత్యయికస్థితిలో తరచుత్యంలో కోతి, కొరబ్బెన డి.ఏ తదితరమైనవి పునరుద్ధరించాలని కోరారు, తపాల ఉద్యోగులకు కనిష వేతనం, ప్రస్తుత అడ్‌హాక్ స్టాండర్డు స్థానే లిబరలైజ్‌డ్ స్టాండర్డ్స్, యూనిఫారం, రేటు పెంపుదల, మెయిల్ మూవర్ తరగతి వుద్యోగులతో సమానంగా టి. ఎ, డి.ఎ లు ఇచ్చి చాకీ దార్లకు 8 గంటలుగా నిర్ణయించాలని ఆయన కోరారు. పోస్టాఫీసులకు భవనాలు ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు కాలనీలు ఏర్పాటుచేయాలని, వైద్య సౌకర్యం కలిగించాలని ఆయన కోరారు.

తపాలా ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలని, శ్రీ ఎల్.ఎ. ప్రసాద్, ఎ. పురుషోత్తం, శ్రీ యల్. దామోదరరావు ప్రభృతులు మాట్లాడారు.

మొన్న ఉదయం ఈ సంఘ సమావేశం ప్రారంభమైంది.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఆదినారాయణ సజ్జన్న కమిటికి ప్రారంభోత్సవం చేశారు నిన్న జరిగిన సమావేశంలో తపాలా ఉద్యోగుల సమస్యలను చర్చించారు

జనతా కార్యకర్తల సభలో ప్రసంగం

పూర్వరంగంలో ఏ పార్టీ అయినా ప్రస్తుత జనతా పార్టీ సభ్యులు తమ పాత పార్టీని మరచి దేశాభివృద్ధికి సమైక్యంగా కృషిచేయాలని కేంద్ర ఆహార, వ్యవసాయ, నీటి సరఫరా గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ విజ్ఞప్తిచేశారు.

నేటిసాయంత్రం ఇక్కడ ఏకాదండయ్య వంతులు హాలులో జరిగిన జనతా పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి పైవిధంగా అన్నారు.

సమావేశానికి జిల్లా జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ ఇరుకులపాటి గోవిందరావు అధ్యక్షతవహించారు.

మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఎన్నికలలో గెలిచి అధికారాన్ని చేపట్టడమే మాత్రం జనతాపార్టీ ధ్యేయంకాదని, ప్రతి పౌరునికి కూడు, గుడ్డ, విద్య ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో జనతాపార్టీపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మక కార్యకర్తలు ఆత్మస్థయిర్యం పెంపొందించుకోవాలని, ప్రజలకు హక్కులు, పూర్తి స్వాతంత్ర్యం ప్రసాదించి ప్రజాస్వామ్యాన్ని స్థిరంచేసి పేదరికం నశింపచేయడమే జనతా ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

మన రాజ్యాంగంలో గర్వపడే రెండు ప్రత్యేక అంశాలున్నాయి, ఒకటి ఒక వ్యక్తికి పూర్తి అధికారం లేకుండా వుండడం, పార్లమెంటు, న్యాయవిభాగం. ఎగ్జిక్యూటివ్ అధికారాలను పంపిణీ జరగడం అని మంత్రి అన్నారు

మంత్రి ఆంగ్ల ప్రసంగాన్ని డాక్టర్ శివాజి తెలుగులో అనువదించారు. తొలుత శ్రీ భీమరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ పేరారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

డాక్టరు సదాశివరావు, శ్రీ ఎం, పాపిరెడ్డి, శ్రీ వెంకటేశ్వరరావు ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై మాజీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

విజయవాడ, సెప్టెంబరు 25— ప్రభుత్వ భూస్థలాల పంచనంలో అధికారులు అవలంబిస్తున్న వైఖరే హరిజనులు, హరిజనేతరులు, గిరిజనులు తమలో తాము తగాదాలు పడడానికి కారణమని మాజీరెవెన్యూ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి విమర్శించారు

పబ్లిక్ నోటీసు విచారణ లేకుండా పోరంబోకు భూములకు పట్టాలు ఇవ్వడానికి వీలులేదని, ఓటరులను ప్రలోభపెట్టడానికి కాంగ్రెసు ప్రభుత్వం ఇటీవల ఒక పద్ధతి లేకుండా చట్టసమ్మతంకాని విధంగా భూములను పంచిపెడుతున్నదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

మంత్రులను సంతోషపెట్టడానికి జిల్లా అధికారులు నిబంధనలను అతిక్రమించి హరిజనులకు భూములను కేటాయిస్తున్నారని ఆయన అన్నారు

గ్రామీణ పేదలను పేదించడానికి, గ్రామాలలో తగాదాలు జరగడానికి రెవెన్యూ శాఖ అధికారులు. కొన్ని రాజకీయ పక్షాలు కారణమనిఆయనపేర్కొన్నారు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రెవిన్యూ అధికారులు గ్రామాలకు వెళ్ళడమే మానివేశారని. జమాబందీ ఒక తతంగం మాత్రమేనని ఆయన ఆరోపించారు

1969-70లో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వవలసిందని ఉత్తర్వులు చేసినప్పటికీ, ఇంత వరకు ఏ మాత్రం పని జరగలేదని. గ్రామాలలో కొట్లాటలు, హత్యలు జరిగిన వార్తలు అసంఖ్యాకంగా వస్తున్నప్పటికీ అధికారులు తమకు పట్టనట్టు వూరుకుంటున్నారని శ్రీ తిమ్మారెడ్డి విమర్శించారు

పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ వచ్చే జనవరి నుంచి ఆంధ్రప్రదేశ్ రైతుల పోరం రైతుల ఫెడరేషన్ సంయుక్తంగా శాంతియుత సత్యాగ్రహం జరపనున్నట్టు ఆయన చెప్పారు. పాస్ పుస్తకాలు ఇచ్చేవరకు భూమిశిస్తు చెల్లించడం జరగదని ఆయన చెప్పారు.

విదేశీ సైనిక సహాయం అవసరమని చైనా ఒప్పుకోలు

పారిస్, సెప్టెంబర్ 20— తమ సైనిక సామగ్రులు 20 సంవత్సరాల క్రితంనాటివి కావడంతో, ఆధునిక ఆయుధ పాఠనంలో తమ సైన్యాన్ని అధునికం చేసుకోవడానికై చైనాకు మిత్రదేశాల సైనిక సహాయం అవసరం.

చైనా ప్రజా విమోచన సైన్యం ఉపప్రధాన సేనాని జనరల్ యాంగ్ చెంగ్‌వూ గత శుక్రవారంనాడు ఇక్కడ ఫ్రెంచి ప్రధాని రేమాండ్ బెర్రీకి అందజేసిన సందేశంలో పైన పేర్కొన్న విషయమే ప్రధానాంశం

ఫ్రాన్స్‌లోని సైనిక స్థావరాల సందర్శనకై జనరల్ యాంగ్ ఇక్కడికి వచ్చారు. పెక్కువిధాలుగా చైనా ఇప్పటికీ వర్తమాన దేశమేనని, పటిష్ఠమైన సైనిక శక్తిని నిర్మింతుకోవడానికి "మిత్రుల నుంచి సహకారం అవసరమని" ఫ్రెంచి ప్రధానికి ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది

తమ దేశ సైనికావసరాలను గురించి చైనా ఉన్నతాధికారి మాట్లాడడానికిదే ప్రథమం. అయితే రక్షణ వ్యవహారాల నిపుణులకు అదేమీ ఆశ్చర్యం కలిగించడం లేదు.

చైనాకు ఇప్పటికే అణ్వస్త్ర పాటవం వున్నదని, అయితే "తమపై దాడిచేయకుండా సోవియెట్‌ను నివారించగల స్థితి చైనాకు చేకూరడానికి మరొక దశాబ్దం పట్టగలదని" ఆ నిపుణులు పేర్కొంటున్నారు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రం వైఖరి పట్ల రాష్ట్రం వ్యతిరేకత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26— పనుర్ఉక్కు కర్మాగారానికి బదులుగా విదేశాలకు పంపించే ప్రాతిపదికపై దుక్కు ఇనుము (పిగ్ ఐరన్) తయారుచేసే ఉక్కు కర్మాగార సముదాయాన్ని విశాఖపట్నంలో నెలకొల్పాలని చెప్పబడుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకించింది.

కేవలం రాష్ట్రానికి సంబంధించిన వాటా వరకు నిపుణుల అభిప్రాయం ప్రకారం కూడా విశాఖపట్నంలో సమగ్ర ఉక్కు కర్మాగారం స్థాపనే బహుళ ప్రయోజనకరంగా వుండగలదని నిశ్చయంచేస్తున్నది

మౌలిక పదార్థాలు-బ్లాస్ట్ ఫర్నెస్ అవసరమయ్యే విధానంలోని నున్నపురాయి జగ్గయ్యపేట తదితర ప్రాంతాలలో లభ్యంకాగా, అమ్మం జిల్లాలో డోలమైట్ పుష్కలంగా దొరుకుతుంది

అలాగే, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో సమృద్ధిగా మాంగనీస్ దొరకడంతోపాటు నీట సౌలభ్యం కూడా వున్నది.

ఈ సమగ్ర ఉక్కు కర్మాగారం ఒడిశా కేంద్రప్రభుత్వం దుక్కు ఇనుము తయారు చేసే బ్లాస్ట్ ఫర్నెస్ కర్మాగారం ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన పక్షంలో తిరిగి పెద్ద ఎత్తున ఉద్యమం వచ్చినా ఆశ్చర్యపోవలసిన అవసరం అణుమాత్రమైనా లేదు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం విషయమై ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖవ్రాస్తూ, ఈ కర్మాగారం ఏర్పాటు చేసే విషయమై త్వరలో ఒక నిర్ణయానికి రావలసిందిగా అభ్యర్థించారు.

స్థలసేకరణ, గోదావరి విద్యుత్ సరఫరా విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నోసార్లు తీసుకొంటున్నదని పేర్కొన్నారు.

రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ బిజూపట్నాయక్‌కు ఒక లేఖవ్రాస్తూ, విశాఖ ఉక్కు కర్మాగార స్థాపనలో జరుగుతున్న జాప్యానికి తన వేదనను వెల్లడించారు.

లోగడ కేంద్రంలో గల కాంగ్రెసు ప్రభుత్వం వచ్చే పాతిక సంవత్సరాలకు అవసరమయ్యే ఉక్కు ఉత్పత్తుల గురించి తయారుచేసిన శ్వేత పత్రంలో పనులు అనుకూలిస్తే విశాఖ ఉక్కు కర్మాగారం ఆరవ పంచవర్ష ప్రణాళికలోనే ప్రారంభించనున్నట్టు పేర్కొన్నది.

అయితే, ప్రస్తుతం కేంద్రంలో వున్న జనతా ప్రభుత్వం విదేశీయుల ఆర్థిక సహాయంతో విదేశాలకు పంపేదుక్క ఇనుము తయారు చేసే మూడు భారీ కర్మాగారాలను ఏర్పాటుచేయడానికి సుముఖంగా వున్నది. ఈ మూడింటిని విశాఖపట్నం, నేలంవిజయనగరంలో స్థాపించి, వాటిని బ్లాస్ట్ ఫర్నెస్ స్థాయి గాంచి దళవారిగా సమగ్ర ఉక్కు కర్మాగారాలుగా రూపొందించనున్నట్టు తెలుస్తున్నది

జనతాపార్టీ సభ్యులను చేర్పించే కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— జనతా పార్టీలో సభ్యులను చేర్పించే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా మారు మూల ప్రాంతాలలో సైతం త్వరితగతిని నిర్వహించాలని రాష్ట్ర శాఖలను పార్టీ ఆదేశించింది.

నిజమైన క్రియాశీల కార్యకర్తలకు, సభ్యులను చేర్పించే అవకాశం నిరాకరించకుండా జాగ్రత్త వహించాలని రాష్ట్రశాఖల అధ్యక్షులకు పంపిన సర్క్యులర్‌లో ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ సూచించారు.

దేశమంతటా విద్యుచ్ఛక్తి ఉత్పాదనస్థితి మెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25— వర్షాలు సమృద్ధిగా వున్న కారణంగా మొత్తంమీద దేశమంతటా జలవిద్యుదుత్పత్తి కేంద్రాలు పూర్తి పాటవం మేరకు పని చేస్తుండడంతో కొన్ని రాష్ట్రాలు లోగడ విద్యుత్సరఫరాపై విధించిన కోతలను రద్దు చేయడం సాధ్యపడింది.

దేశంలో వి

హింస, ఉద్రిక్తత కల్పిస్తున్నట్టు శ్రీమతి గాంధీపై ఆరోపణ

జింద్, సెప్టెంబర్ 26 — శ్రీమతి ఇందిరాగాంధి దేశంలో హింసా పూరితమైన, ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టిస్తున్నారని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ నిన్న ఇక్కడ ఆరోపించారు.

"సషాబంది సమ్మేళన్" (మద్యనిషేధ సమ్మేళనం)ను ప్రారంభిస్తూ, శ్రీమతి గాంధిలో ఇటీవల అలజడి స్వభావాన్ని గమనించానని, ఆమె ఆదుపులో పెట్టకపోతే దేశానికి ప్రమాదకరంగా పరిణమించగలదని" శ్రీ రాజ్ నారాయణ్ అన్నారు.

ఇటీవల దేశంలోని ఫ్యాక్టరీలలో సమ్మెలు, విద్యార్థులఆందోళనలు బలవంతంగా మళ్ళించిన సంఘటనలు, అవినీతి పరులైన వర్తకులు ధరలు పెంచడంవంటి పరిణామాలు ఆమెకు ధైర్యం కలిగించాయని ఆయన అన్నారు.

రాయ్‌బరేలీ సభలోని హింసాయుత సంఘటనలను ప్రస్తావిస్తూ, పత్రికలపై సెన్సార్‌షిప్ తొలగించి, పౌరహక్కులను పునరుద్ధరించిన జనతా ప్రభుత్వం, ఆమె అనుయాయులు పిస్తోళ్ళను, కత్తులను, లాఠీలను ఉపయోగించడాన్ని సహించబోదని ఆయన అన్నారు.

ఆత్యయిక పరిస్థితి విధింపును సమర్థించుకొంటూ ఆమె చేసిన ప్రకటన అవహేళనచేస్తూ, ఆమె "అహంకారం,కపటత్వం" దానివల్ల బయట పడుతున్నాయని ఆయన అన్నారు.

సౌజన్య ఎంటర్‌ప్రైజెస్

విజయవాడ, సెప్టెంబరు 26— నెల వాయిదాలపై రిఫ్రిజిరేటర్‌లు, మోపెడ్ మోటారు సైకిళ్ళు విక్రయించే సౌజన్య ఎంటర్‌ప్రైజెస్ అనే సంస్థను మొన్న ఇక్కడ రామమందిరం దగ్గర ప్రారంభించారు. త్వరలోనే ఇతర డ్రిహవరికరాల విక్రయంకూడా నాయిదాలపై చేపట్టనున్నట్లు సేవలు వుండగలవని భావిస్తున్నారు. ఈ సంస్థ యజమానులు చెప్పారు.

క్యాన్సర్ వ్యాధికి సమూలమైన చికిత్స

కాన్పూర్, సెప్టెంబరు 26-రానున్న సంవత్సరాలలో కాన్సర్ వ్యాధిని విజయవంతంగా ఎదుర్కోవడం సాధ్యమవుతుంది.

కాన్సర్ వ్యాధి చికిత్సలో అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన డాక్టర్ ఎడ్వర్డ్ జె బీటి (న్యూయార్కులోని మెమోరియల్ స్లోన్ కెట్టరింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన వైద్య నిపుణుడు) పై విధంగా అభిప్రాయపడుతున్నారు.

భారతరాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఎడమ ఊపిరితిత్తి ఇటీవల విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన డాక్టర్ బీటి మొన్న ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, కాన్సర్ వ్యాధిని నూటికి నూరు శాతం నయం చేయగలగడం ఏనాటికి సాధ్యమవుతుందనే విషయం ఊహించలేక పోయినప్పటికి, కాన్సర్ వ్యాధికి పూర్తి నివారణ మొత్తంమీద సాధ్యం కాగలదని అన్నారు.

జీవశాస్త్రం, తదితర విజ్ఞాన శాస్త్రాలలో సాధించిన గణనీయమైన ప్రగతి తాను ఈ విధంగా ఊహించడానికి అవకాశం కల్పిస్తున్నదని ఆయన అన్నారు.

అమెరికాలో హృదయకోశ సంబంధమైన వ్యాధులలో కాన్సర్‌వల్లనే ఎక్కువ మంది మరణిస్తున్నట్టు డాక్టర్ బీటి తెలియజేశారు.

ప్రారంభ దశలోనే గుర్తించగలిగితే కాన్సర్ వ్యాధిని ఇప్పటికే చాలావరకు నయం చేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

కాన్సర్ వ్యాధి చికిత్స మూడు విధాలుగా వుంటుంది. శస్త్ర చికిత్స, రేడియేషన్ థెరపీ, కెమోథెరపీ అనేవే ఆ మూడు రకాలు వ్యాధి చికిత్సలో మంచి ఫలితం సాధించాలంటే ఒక క్రమపద్ధతిలో ఈ మూడు విధానాలను అనుసరించి చికిత్స పొగిండాలని ఆయన అన్నారు.

కాన్సర్‌వ్యాధి సోకడంలో ఆహారపు అలవాట్లు ప్రముఖ పాత్ర వహిస్తున్నట్లు కనుగొనడం జరిగిందని ఆయన అన్నారు.

అమెరికాలో చిన్నపిల్లలకు కాన్సర్ వ్యాధి సోకడం నానాటికి హెచ్చుతున్నదని డాక్టర్ బీటి పేర్కొన్నారు. పది సంవత్సరాల క్రితం కాన్సర్ సోకిన పిల్లలు దాదాపు లేరని, కాని ఈనాడు ఏడు వేల మంది పిల్లలు కాన్సర్ వ్యాధికి గురయ్యారని ఆయన తెలియజేశారు.

ఇండియాకు తిరిగి వచ్చిన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని పరీక్ష చేయడానికై డాక్టర్ బీటి ఢిల్లీ వెడుతూ ఇక్కడికి వచ్చారు.

జనతాపార్టీపై ఇందిర ఆరోపణ హాస్యాస్పదం: శ్రీ దేశాయ్ వివరణ

కొచ్చిన్, సెప్టెంబర్ 26 — తనను, కాంగ్రెస్ పార్టీని పర్యూలించడానికి ప్రభుత్వం జనతాపార్టీ ప్రయత్నిస్తున్నాయని మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ఆరోపణలు హాస్యాస్పదమైనవని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు. "ఆమెకు వ్యతిరేకంగా నేను కాని, జనతా పార్టీ కాని ఏమీ చేయడం లేదు" అని శ్రీ దేశాయ్ అన్నారు.

కేరళలో మూడు రోజుల పర్యటనను ముగించుకొని మద్రాసు వెడుతూ ఇక్కడ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, "శ్రీమతి ఇందిరా గాంధి పాత ఎత్తుగడలనే అవలంబిస్తున్నారు" అనిఅన్నారు.

శ్రీనగర్‌లో ఇటీవల శ్రీమతి గాంధి చేసిన ఆవేశపూరిత ప్రసంగాలపై వ్యాఖ్యానించమని కోరగా "మీరు కనుక ఆమెను విశ్వసిస్తున్నట్టయితే నాకెట్టి అభ్యంతరమూ లేదు" అని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

"శ్రీమతి ఇందిరాగాంధి తాను ప్రధాన మంత్రిగా వున్నప్పుడు మేము ఆమెను, ఆమె పార్టీని నిర్మూలించడానికి యత్నిస్తున్నామనిఆరోపించారు. ఇప్పుడుకూడా ఆమె తిరిగి అదే ఆరోపణ చేస్తున్నారు" అని శ్రీ దేశాయ్ విమర్శించారు.

ఆమె ధోరణి నాకు అవగతం కావడం లేదని అంటూ, శ్రీమతి గాంధి భారతదేశంలోనే నివసిస్తున్నారా లేక మరెక్కడైనా నివసిస్తున్నారా ? అని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు.

తన ఉపన్యాసాలను ఆకాశవాణిలో పూర్తిగా ప్రసారం చేయడం లేదన్న శ్రీమతి గాంధి ఆరోపణను గురించి శ్రీ దేశాయ్ ప్రస్తావిస్తూ, "ఆమె ఉపన్యాసాలను పూర్తిగా ప్రసారంచేయడానికి ఎలా సాధ్యమవుతుంది, ప్రసారం చేయవలసిన భాగం ఆమె ఉపన్యాసంలో కొంత మాత్రమే వుంటుంది" అని అన్నారు.

ఆత్యయిక స్థితి విధించడం సమర్థనీయమేనన్న శ్రీమతి గాంధి వాదనపై ఆయన వ్యాఖ్యానిస్తూ," శ్రీమతిగాంధి అధికారంలో కొనసాగడానికి ఆత్యయిక స్థితి విధింపు సమర్థనీయం అయితే కావచ్చు. ఆత్యయిక స్థితిని విధించి వుండకపోయినట్టయితే రాజ్యాంగాన్ని ఆమె సవరించి వుండేవారుకాదు" అని అన్నారు.

మద్యనిషేధం అమలు: ప్రధాని పునరుద్ఘాటన

రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా దేశవ్యాప్తంగా మద్యనిషేధం అమలు జరపాలన్న తన నిర్ణయాన్ని ప్రధాని శ్రీ దేశాయ్ పునరుద్ఘాటించారు. "ఈ విషయంలో నేను పసి నుంచి పైదొంగ వలసివస్తే అందుకు నేను గర్వపడతాను" అని ఆయన అన్నారు.

ఆర్థికాంశాలకన్నా మద్యనిషేధానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం అవసరమా అని ప్రశ్నించగా, "దేశ జనాభాలో అరవై శాతం వరకు వున్న పేదప్రజల జీవనస్థితిగతులు మెరుగుపడాలంటే దేశవ్యాప్తంగా మద్యనిషేధం అమలుజరగాలి. అందువల్ల ఈ కార్యక్రమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలి" అని శ్రీ దేశాయ్ జవాబిచ్చారు.

శ్రీ జయప్రకాశ్‌కు ఆర్. ఎస్. ఎస్. నాయకుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— రాజకీయోద్దేశ్యాలతో ఆర్. ఎస్. ఎస్. కు వ్యతిరేకంగా పక్షపాతంతో జరుగుతున్న ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వకుండా శ్రీ జయప్రకాశ్, విషయాలను వాస్తవ దృక్పథంతో, నిష్పక్షపాతంగా చూడగలరన్న ఆశాభావాన్ని ఆర్.ఎస్ ఎస్. ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవ్‌రావు ములే వ్యక్తం చేశారు.

ఈ నెల 23న ఆయన శ్రీ నారాయణ్‌కు లేఖ వ్రాస్తూ, తనకు ఆయనపై గౌరవముందని, అయితే సెప్టెంబరు 13న ఆయన చేసిన ప్రకటన ఆశ్చర్యపరచిందని పేర్కొన్నారు. లేఖను విన్న పత్రికలవారికి విడుదల చేశారు. శ్రీ జయప్రకాశ్ ప్రకటన ఆర్. ఎస్. ఎస్. సంస్థ గురించి పరిగా సమాధానం లేకుండా చేసినట్టుగా కన్పిస్తున్నదని ఆయన అన్నారు. ఈ విషయంలో శ్రీ నారాయణ్ పత్రికలను ఉపయోగించుకునే బదులు తమతో చర్చలు జరుపగలరన్న ఆశాభావాన్ని శ్రీ ములే వ్యక్తంచేశారు.

ఈ నెల 13, 20 తేదీలలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రకటనలు, వివిధ అంశాలపై ఆయన అభిప్రాయాలను అర్థంచేసుకోవడంలో తాను (శ్రీ ములే) విఫలమైనట్టుగా అభిప్రాయాన్ని కల్గిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 26-రాష్ట్రంలో నెలకొనివున్నపారిశ్రామిక వాతావరణాన్ని చేయూతగా చేసుకొని, వచ్చే అయిదారు మాసాలలో ఇతర రాష్ట్రాల పారిశ్రామిక పేత్తలుసైతం ఇక్కడి పరిశ్రమలు స్థాపించడానికి ముందుకువచ్చే అవకాశాలు కోకొల్లలుగా వున్నాయని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

నిన్న ఉదయం రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రాథమిక సదుపాయాల సంస్థ నాల్గవ వార్షికోత్సవాలలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయంచెప్పారు.

ప్రధానంగా మద్రాసు, బెంగుళూరు నుంచి ఇక్కడ పరిశ్రమలు స్థాపించడానికి ఎక్కువ మంది రావచ్చుననే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి కూడా రాష్ట్రంలో సమృద్ధిగానే వుందని, తమిళనాడు తదితర రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రశాంతికి భంగంవాటిల్లిందని, అక్కడ నీటి కొరతకూడా వున్నదని, అందుచేత ఈ పరిస్థితిని మనం సరిగా అవగాహన చేసుకొని చక్కని పరిశ్రమలు ఇక్కడ నెలకొల్పుకోవడానికి దోహదపడాలన్నారు.

వచ్చే 10 సంవత్సరాలను దృష్టిలో వుంచుకొని పరిశ్రమలు ఎక్కువ అభివృద్ధి అయే ప్రాంతాలలో ఎస్టేట్‌లు ఏర్పాటుచేసి మన రాష్ట్రంలో పారిశ్రామిక భవిష్యత్తుకు దారితీయాలని ఆయన చెప్పారు.

వాస్తవానికి మన రాష్ట్రంలో పారిశ్రామిక అల్లర్లు, సమ్మెలు లేవని కార్మికులు సైతం చెప్పిన మాటను చెబుతున్నారని ఆయన అన్నారు.

పారిశ్రామికంగా సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి చెందడానికి కావలసిన హంగులన్నీ మన రాష్ట్రానికి వున్నదృష్ట్యా దానికి సంబంధించిన సంస్థలు ఒకే పనిని మళ్ళీ మళ్ళీచేసే విధానాన్ని మార్చుకోవాలని, అన్ని సంస్థలు సమన్వయంగా కృషి చేయాలని ఆయనపేర్కొనాడించారు.

భారీ పరిశ్రమల ఆవశ్యకత

రాష్ట్రంలో కేవలం గ్రామీణ పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు చేయూత నివ్వడం కాకుండా, మన రాష్ట్రాభివృద్ధికి ఎంతో దోహదంచేసే భారీ పరిశ్రమలవల్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపడం ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అలాగే, మధ్య తరహా పరిశ్రమలను, వ్యవసాయోత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమల పెంపుదలకు కృషి చేయడం జరుగుతున్నదనికూడా ఆయన అన్నారు.

లఘు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీవైనారాయణస్వామి సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర పారిశ్రామిక సదుపాయాల సంస్థ స్థాపించిన పిదప 14 పారిశ్రామిక వాడకాలు ఏర్పాటు చేసి, పారిశ్రామికంగా ఒక చక్కని వాతావరణాన్ని కల్పించడం జరిగిందన్నారు. అయితే, ఇవి తక్కువ ధరలకు లభ్యమవడానికి వీలుగా సంస్థ ఒక పరిశోధనా విధానాన్ని ఏర్పాటు చేసి కృషి చేయాలన్నారు.

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి కూడా ఈ సంస్థ చేసిన సేవను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రచురించిన ఒక సూచికను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి ఆవిష్కరించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు.

క్రీడలు, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన వారికి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ వి. వి. రామారావు బహుమతి ప్రదానంచేశారు. సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

ఇండో-సోవియెట్ స్నేహ ఒప్పందం

లోక్‌సభ స్పీకర్ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— ప్రపంచంలో శాంతి నెలకొల్పడమే 1971ఇండో-సోవియెట్ స్నేహ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోక్‌సభ స్పీకర్ శ్రీ కె ఎస్. హెగ్డే ఉద్ఘాటించారు. ఇటీవల మాస్కోలో మాస్కోన్యూస్‌పత్రికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ, ప్రపంచంలో సుస్థిర శాంతి అత్యావశ్యకమని అన్నారు.

ఇండియా, రష్యాల మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా వున్నాయని, ఎటువంటి సందేహాలు లేవని శ్రీ హెగ్డే పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజలను విడదీసే సమస్యలేవీ లేవన్నారు. వివిధ రంగాలలో రెండు దేశాల మధ్య సహకారం వుందన్నారు.

సోవియెట్ యూనియన్ ఇండియాను కష్ట కాలాలలో ఆదుకున్నదని శ్రీ హెగ్డే ప్రశంసించారు. శ్రీ మొరార్జీ సోవియెట్ యూనియన్‌లో పర్యటన ఏవో సమస్యల పరిష్కారానికి కాదని, స్నేహ సహకారాలను పటిష్ఠం చేసుకోవడానికని శ్రీ హెగ్డే పేర్కొన్నారు.

వార్తా సంస్థల భవిష్యత్ స్వరూపంపై అక్టోబరులో నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26— వార్తా సంస్థల భవిష్యత్ స్వరూపాన్ని గురించి పరిశీలించడానికై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మొన్న ఇక్కడి సమావేశం జరిపింది. ఈ సమావేశం తొంభై నిమిషాల పాటు జరిగింది.

ఇంతకుముందు మొదటిసారిగా సంఘం గత గురువారంనాడు సమావేశం జరిపింది. సంఘం తన నివేదికను త్వరలో మంత్రివర్గానికి సమర్పించగలదని భావిస్తున్నారు.

ప్రస్తుతం నూచనలను బట్టి ఈ విషయమై అక్టోబరునెల మధ్యలోగా ప్రభుత్వం తుది నిర్ణయం గైకొనగలదని తెలుస్తున్నది.

వర్గీకృత ప్రకటలు

MEDICAL

హోమియోపతిక్ డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు :
Board of Homeopathic Practitioners Punjab, Fazilka (Punjab.)

అమ్మకము

మేము కొన్ని ప్లైయుడ్ కంపెనీల ఏజన్సీ తీసుకొన్నాము. 3 mm 0-90పై, 4 mm 1-10 పై, 6 mm 1-70, 8 mm 2-10, 12 mm 3-10, 15 mm 3-50, 18mm 4-50 పైన ఉదహరించినవేర్లలో మీకుఎంత సరుకు కావాలన్న యివ్వగలవారము. సవరంగ్ ఇండస్ట్రీస్, సవరంగ్ టాకీసువద్ద, విజయవాడ.

టెండరు నోటీసు

చల్లపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయము
ఆర్.ఓ.సి.నెం. 353/77ఎ3 తేది22-9-77

కృష్ణాజిల్లా, దివి తాలూకా, చల్లపల్లి గ్రామ పంచాయతికి కావలసిన ఈ దిగువ నుదహరించిన ఆర్.సి.సి. పైపులు సరఫరా చేయుటకు గాను సీలు చేసిన టెండర్లు ది. 5-10-77 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు సదరు పంచాయతీ కార్యనిర్వహణాధికారిగారిచేగాని లేక వారి అధికారము పొందిన మరియొకరిచేగాని తీసికొనబడును. అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున సదరు టెండర్లు తెరవబడును. టెండరు దివాజిట్టు చెల్లించి రశీదు జతపర్చవలెను (డ్రాఫ్టులుగాని, చలానాలుగాని, చెక్కులుగాని చెల్లనేరవు) టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొన వచ్చును.

వ.నెం 1. అయిటము వివరము: 1'-0 వ్యాసము 6'-0 పొ. గిల ఆర్. సి. సి. పైపులు
సంఖ్య: 22
వ నెం 2. అయిటం వివరము: 1'-6 వ్యాసము 6'-0 పొ. గిల ఆర్. సి. సి. పైపులు. సంఖ్య: 6
వ నెం 3. అయిటం వివరము: 2'-0 వ్యాసము 6'-0 పొ. గిల ఆర్. సి. సి. పైపులు. సంఖ్య. 4
పై అయిటములకు చెల్లించవలసిన డిపాజిట్టు రు. 151/-
నోటు : గవర్నమెంటు అప్రూవ్డు కంపెనీల వారు మాత్రమే టెండరు దాఖలు చేసికొనవలెను.

చల్లపల్లి
ది. 22-9-77
(సం) పి వెంకటేశ్వర్లు
కార్యనిర్వహణాధికారి

తంతి తపాలా శాఖ

అడ్వర్‌టైజింగ్ ఏజంట్లకు గమనికకు

తేదీ 1 నవంబరు 1977 మొదలు మూడు ఏండ్ల కాలం జంటనగరాలైన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ మినహాయించి, ఆంధ్ర సర్కిల్ నందుగల భారత తంతితపాలా శాఖల యొక్క టెలిగ్రాఫ్ మరియు టెలిఫోన్ స్థంభములపై కియాస్క్స్ (ప్రకటనల బోర్డులు) ప్రదర్శించుటకు, ప్రచారం చేయుటకు మరియు చూపుకొను హక్కుకు, పొందుటకై నీలువేసిన టెండర్లు జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్ర సర్కిల్‌వారు నీలువేసిన టెండర్లు తేదీ 22-10-77 నాడు మ. 2 గం.ల వరకు స్వీకరించి, అదేరోజు మ. 3 గం.లకు తెరచెదరు.

టెలికమ్యూనికేషన్ సర్కిల్ కొంచెం అటూ ఇటూగా రాష్ట్ర పరిధికి నందు బాటుగా నుండగలదు. టెండరు ఫారములు మరియు ఇతర వివరములు రు. 2 (తిరుగు జమరాదు)లకు ఏదైనా పోస్ట్ ఆఫీసు/టెలిగ్రాఫ్ ఆఫీస్ నందు చెల్లించి ఏ. పి. జి. 67 నందు రొక్కపు రసీదును టెండరు ఫారములకై పంపు దరఖాస్తునకు జతపరచి పంపి అసిస్టెంట్ ఇంజనీర్ (స్ట్రోర్స్ ప్లానింగ్) జనరల్ మేనేజర్, టెలికం, వారి కార్యాలయం, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్-500 001 వారి నుండి తేదీ 12-10-77 నాటి వరకు పొందవచ్చును. ఏ కారణం తెలియచేయకనే ఏ టెండరునైన, లేక అన్ని టెండర్లను అంగీకరించు/తిరస్కరించు అధికారం రిజర్వు చేసుకొనబడినది.

davp711 (156) 77

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు
మైనర్ ఇరిగేషన్ స్కీము

టెండరు నోటీసు నెం. 18/77-78 (మూడవపిలుపు)

Letter No. DB/D6/F-W/39/5112/M/ Dt. 17-9-77.

దిగువ తెలియపర్చబడిన పనికి నీలు చేసిన టెండర్లు క్లాసు I మరియు II రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి 25-10-77 తేదీ సా॥ గం. 3-00 ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ అండ్ పవర్ డిపార్టుమెంటు, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే వారి కార్యాలయము వద్ద తీసుకొనబడును. తిరిగి అదే రోజు సా॥గం. 4-00 లకు ఆ సమయమున హాజరుకాగోరు టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో టెండర్లు తెరువబడును.

ఎర్నెస్టుమనీ డిపాజిట్

వని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్ మొత్తం		టెండరు ఫారము వెల	టెండరు పెట్టుటకు చివరి తేదీ	టెండరు తెరువబడు తేదీ	కంట్రాక్టు కాలము
	బ్యాంకు డిమాండు డ్రాఫ్టు లేదా చలానా రూపంలో	బ్యాంకు గ్యారంటీ రూపంలో				
1. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరంతాలూకా దిబ్బగూడెం గ్రామం సమీపమున పెరికలవాగు వెంబడి టాంకు ఏర్పాటు చేయుట.	రు. 11,550/-	రు. 7,700/-	రు.			రు పై 6-55

1. నీలువేసిన కవర్లలో టెండర్లపైన కవరుపై టెండరుదారుని పేరు మరియు పని పేరు వివరముగా వ్రాసి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఎ.పి. వారి చిరునామాకు పంపాలి.
2. టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 14-10-77.
3. టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రెడిట్‌లో "882 P.W. Remittances P.W. III Other Remittances"అనే హెడ్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గోదావరి డివిజన్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా వారిపేర చెల్లించి ఆ చలాను టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకునే దరఖాస్తుకు జతపర్చాలి. [లేదా II తరగతి కంట్రాక్టరుగా రిజిస్టరు అయినట్టు చూపు దాఖలా పత్రము టెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్టుకొనే దరఖాస్తులో తప్పక దాఖలు పరచాలి.
4. టెండరు షెడ్యూళ్ళు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయము నుండి ది. 17-10-77 నుండి 18-10-77 వరకు కార్యాలయం సమయాలలో స్వయంగా పొందవచ్చును.
5. ఏ కారణములు చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషను సర్కిల్, ఏలూరు వారు రిజర్వు చేసికొనియున్నారు.

[సం] ఎస్. వి. లక్ష్మీపతిరావు.
సూపరింటెండింగ్ ఇంజనీర్.
ఇరిగేషన్ సర్కిల్, ఏలూరు.

ఆఫీసు ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, జగ్గయ్యపేట

టెండరు నోటీసు నెం. 2/77-78 తేదీ 22-9-1977

టెండరు షెడ్యూళ్ళకు భిన్నంగావుండే టెండర్లు తిరస్కరింపబడునని గమనించవలెను.

దిగువ తెలియపర్చబడిన పనులను లంప్‌సం కంట్రాక్టు పద్ధతిపై చేయుటకుగాను నీలువేసిన టెండర్లు రిజిస్టర్డు క్లాసు I, II మరియు III సివిల్ కంట్రాక్టర్లు/ప్రసిద్ధి చెందిన సంస్థలు మరియు సూపరింటెండింగు ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, జగ్గయ్యపేట, ఎ.పి. వారి అమోదం పొందినటువంటి కంట్రాక్టర్లనుండి 25-10-77వ తేదీ గం. 15-00ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట (ఆం ప్ర.) వారిచే వారి కార్యాలయమునందు రీసుకోబడి తిరిగి అదేరోజు గం. 15-30 లకు తెరువబడును.

వ నెం.	పనియొక్క పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు	టెండరు షెడ్యూళ్ళ ఖరీదు	కంట్రాక్టు కాలము	కంట్రాక్టరు తరగతి
1	2	3	4	5	6	7
1.	టోనకల్ పేజర్ యల్. బి. సి. డ్రాకు నెం: 20లో కి.మీ 37.946 నుండి 40.212 వరకు ఇ.ఎల్బ్యూ. ఎక్స్‌కావేషన్ మరియుదిగువస్ట్రక్చర్ల నిర్మాణం.	రు. 750/-	పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, జగ్గయ్యపేట	రు. 80/-	ప్రారంభం 1-12-77 పూర్తి 31-5-79	I నుండి III

1. కి.మి. 38.113 వద్ద 1.26 మీటర్ల డ్రాపు
2. కి.మి. 38 486 వద్ద 0.90 మీటర్ల డ్రాపు
3. కి.మి. 39 691 వద్ద ఓ.టి. స్లూయిస్ (ఎడమ ప్రక్క)
4. కి.మి. 39.834 వద్ద సింగిల్ లేన్ బ్రిడ్జి
5. కి.మి. 40.206 వద్ద ఓ.టి. స్లూయిస్ (ఎడమప్రక్క)
6. కి.మి. 40 206 వద్ద ఓ.టి. స్లూయిస్ (కుడిప్రక్క)
7. కి మీ. 40 212 వద్ద క్రాసురెగ్యులేటర్

టెండరు డాక్యుమెంట్లు సప్లయి కొరకు దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు నాగార్జునసాగరు కెనాల్ సర్కిల్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్ వారి పేర పంపాలి. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు పే అండ్ అకౌంట్స్ ఆఫీసరు, జగ్గయ్యపేటవారి పేర బ్యాంకు డ్రాఫ్టు తీసుకొని రిజిస్ట్రేషన్ దాఖలు పత్రముతోసహా దరఖాస్తులు పైవారికి 14-10-77 తేదీ సాయంత్రం గం. 5-00 వాటికి అందునట్లు పంపాలి. టెండరు షెడ్యూళ్ళు 17-10-77 నుండి 18-10-77 తేదీవరకు సూపరింటెండింగ్ ఇంజనీరు నాగార్జున కెనాల్స్ సర్కిల్, జగ్గయ్యపేట ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయములో కార్యాలయము పనిచేయు అన్ని దినములలో జారీ చేయబడును. ఏ కారణము చూపకుండానే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరు ఎన్.ఎస్.పి. సర్కిల్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్ వారు రిజర్వుచేసుకొని వున్నారు. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

(సం) సిహెచ్. సత్యనారాయణమూర్తి,
సూపరింటెండింగ్ ఇంజనీరు.
ఎన్.ఎస్.పి. సర్కిల్, జగ్గయ్యపేట, ఆంధ్రప్రదేశ్.

10,000/— విలువగల బహుమతులు గెలవండి.

ఉదాహరణకు మొదటి బహుమతి : రాజదూత్, రెండవ బహుమతి : టి. వి. సెట్, మూడవ బహుమతి : టేప్ రికార్డర్, / ఆటోమాటిక్ కెమెరా. కన్సొలేషన్ బహుమతులు ట్రాన్సిస్టర్ విలువ రు. 260 లోపగం ధర రూ. 130/-

9	8	13
14	10	6
7	12	11

అమ్మకం అభివృద్ధి పథకం

ఉదాహరణలో చూపిన విధముగా 4 (నాలుగు) నుండి 12 (పన్నెండు) వరకుగల అంకెలను ఒకసారి మాత్రమే వాడి మొత్తం 24 (ఇరవైనాలుగు) రావలయును. మా కార్యాలయమునకు మొదటగా అందిన ఎంట్రీకు రు. 101/— నగదు ఇవ్వబడును. బహుమతి గెలిచిన వారు పోస్టేజి, ప్యాకింగ్‌ఛార్జీలు చెల్లించవలెను. ఇంటిమేషన్ లెటర్‌లో నీయబడిన విధంగా బహుమతులు పంచబడును ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. వివాదములు ఢిల్లీ జ్యూరిస్ డిక్షన్‌లోనే. ఎంట్రీలు హిందీ/ఇంగ్లీషులోనే పంపాలి.

ఆఖరు తేదీ : 15-10-77

ANJU SALES CORP.
36, Rashid Market, Delhi 110051,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భారీ నీటి వసరుల శాఖ

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ, నాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, ఒంగోలు

టెండరు నోటీసు నెంబరు 7/77-78 తేది 20-9-77

డిపార్టుమెంటు వారు సప్లయిచేసిన టెండరు షెడ్యూల్సుకు భిన్నముగా వచ్చిన టెండర్లను పూర్తిగా నిరాకరించబడును. ఈ దిగువ పేర్కొనబడిన లంప్‌సమ్ కాంట్రాక్టు పనులకుగాను నీలువేసిన టెండర్లు క్రింద నుదహరించిన పనులకు వాటికి ఎదురుగా స

సేల్సు సూపరువైజర్లు కావలెను

ఏలూరు హెడ్‌క్వార్టర్సుగా పశ్చిమ గోదావరి జిల్లాలోను, వరంగల్ హెడ్‌క్వార్టర్సుగా వరంగల్, కరీంనగర్ మరియు ఆదిలాబాదు జిల్లాలలో ఆంధ్రజ్యోతి పత్రికల పద్యుక్యులేషను అభివృద్ధి పరచుటకు ఇంటర్ మీడియెట్‌కు తక్కువగాని విద్యార్హతలు కలిగి, 20 సంవత్సరములకు పైబడిన వయస్సు గలిగి ఆయా జిల్లాల నివాసులైన అభ్యర్థులు తాత్కాలిక సేల్సు సూపరువైజర్లుగా పని చేయుటకు కావలెను. అభ్యర్థులు తమ దరఖాస్తులు 28-9-77 సాయంత్రం 5-00 గంటకు లోపుగా ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. పూర్వానుభవము గలవారికి ప్రాధాన్యత యివ్వబడును. ఎన్నికయిన అభ్యర్థులు డిపాజిట్టు చెల్లించవలసియుండును.

బిజినెస్ మేనేజరు, ఆంధ్రజ్యోతి, విజయవాడ-10.

రు. 7000/- విలువగల నగదు & బహుమతులు గెలవండి ; ఎంట్రీ ఫీజు లేదు

సహాయమునకు మొత్తం 78

12	27	24	15
22	17	18	21
19	20	23	16
25	14	13	26

మొదటి బహుమతి: టెలివిజన్, రాజ్‌దూత్ మోటార్ సైకిల్ లేక రు. 3000/- నగదు, జపాన్ మోడల్ ఆల్‌వర్డ్ ట్రాన్సిస్టర్ పగం దరపై ఇతర వాటితో పేరుగా వున్న సొల్యూషనుకు మొదటి బహుమతి; అదే రకంగా వున్న సొల్యూషనుకు కన్సోలేషన్ బహుమతి వుండును. ఇది సేల్సు ప్రమోషను పథకం. ప్రమోటర్ల తీర్మానము భాయమైనది. మరియు చట్టబద్ధమైనది. క్లోజింగ్ తేదీ: 10-10-77

తెల్ల కాగితంపై నమూనాలో చూపబడిన విధంగా పదహారు భాగీదారులను తయారు చేసి 11 (పదకొండు) నుండి 26 (ఇరవై ఆరు) వరకుగల అంకెలను ఒకేసారి తడబోగింది నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటు కూడినా మొత్తం 74 (నలభై నాలుగు) వచ్చునట్లు అమర్చాలి. బహుమతి గెలుపొందినవారు ఆయా బహుమతులకు పంపించిన పోస్టేజి, ప్యాకింగ్ ఫీజు చెల్లించాలి. ఇంటిమేషన్ లెటర్‌లో పేర్కొనిన విధముగా బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్టమొదటగా అందిన ఎంట్రీకు స్పెషల్ బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును.

EASTERN TRADERS (AJ)
2205, Rajguru Road, New Delhi-55.

పురపాలక సంఘ కార్యాలయము—నరసరావుపేట

టెండరు నోటీసు

Rc No. 7769/77F1 ది 21-9-7

నరసరావుపేట మునిసిపాలిటీ వారికివున్న అయిదు స్వంత చెత్తబండ్ల ద్వారా ఆరు మాసముల వరకు చెత్తను లాగుటకుగాను అయిదు దున్నపోతులను, వాటిని తోలుటకు బండి 18 ఒక మనిషి చొప్పున పన్లయి చేయుటకుగాను సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. వరదు టెండర్లు ది 14-10-77వ తేదీ సాయంత్రం 4-00 గంటలకు మునిసిపల్ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని పురపాలక సంఘ కార్యాలయము నందు తీసికొనబడును. సదరు టెండర్లు ఆదేరోజున సాయంత్రము 4 గం॥ 30 ని॥లకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు వివరములు మరియు ఇతర వివరములకు ఆఫీసు పనిచేయు రోజులలో శానిటరీ సూపరువైజరుగారి నుండి పొందవచ్చును.

ఏ కారణము చూపకయే ఏ టెండరు నైనను లేక అన్ని టెండర్లు నిరాకరించే అధికారము కొన్నివారికి గలదు.

క్రింది సుదహరించిన విధముగా 28-9-77 నుండి 13-10-77 వరకు మున్సిపల్ ట్రెజరీలో షెడ్యూలు 15 రు. 5-15 లు చెల్లించి పొందవచ్చును ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును.

పని వివరము	ధరావత్తు	టెండరు షెడ్యూలు ధర
మునిసిపల్ 5 చెత్తబండ్లను ఆరు మాసములు నడుపుటకు బండి 1 8 ఒక దున్నపోతు, ఒక మనిషి చొప్పున పన్లయి చేయుట.	రు. 375/-	రు. పై. 5—15

(సం) ఆర్. రామారావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి

టెండరు ప్రకటన

ఇంజనీరింగు విభాగం

ఆర్ ఓ నెం. నెం॥ 83—12523/77 ది. 28—9—77

ఈ దిగువ సుదహరించిన పనులను నిర్వహించుటకుగాను సీలువేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేకవారిచే అధికారం పొందిన వారిచేగాని ది. 17-10-77వ తేదీన పా॥ గం. 4-00 లు వరకు పురపాలక సంఘ కార్యాలయములో స్వీకరించబడును. తిరిగి ఆదేరోజున సా॥ గం. 4-30 ని.లకు అక్కడి హాజరయిన టెండరుదార్లు లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు పన్లయి చేయ నిమిత్తము దరఖాస్తులు ది. 6-10-77 తేది నుండి 11-10-77 వ తేది వరకు పురపాలక సంఘము ఇంజనీరువారి కార్యాలయమందు స్వీకరించబడును.

టెండరు ఫారములు వగైరా వలయువారు ది 12-10-77 నుండి 14-10-77వ తేది వరకు పురపాలక సంఘ ఇంజనీరు వారి కార్యాలయము నుంచి ఆఫీసు పనిచేయు వేళలో టెండరు ఫారములు వగైరా దిగువ సుదహరించిన ప్రకారము నిర్ణీత శుసుములు పురపాలక సంఘ బజానా యందు చెల్లించి సదరు చలానాను పుత్తరముతో జతపరచి ఇంజనీరుగారి ఆఫీసు నుండి పొందవచ్చును కాని ఎట్టి పరిస్థితిలోను వాటి అరేదు క్రింద కట్టిన సొమ్ము వాపసు చేయబడదు.

1. నిర్ణీత కాలములోగాని టెండర్లు నిరాకరించబడును.
2. ధరావత్తు చెల్లించని టెండర్లు పరిశీలింపబడవు.
3. చెక్కులు అంగీకరించబడవు.
4. రేట్లను అక్షరములలోను అంకెలలోను కూడా వేయవలయును.
5. షెడ్యూలులోని ప్రతి అయిటముకు రేటు కోటు చేయవలయును.
6. షరతులతో కూడిన టెండర్లు నిరాకరించబడును.

ఎట్టి కారణము తెలుపకుండగనే వచ్చిన అన్ని టెండర్లుగాని లేక ఏ ఒక్క టెండరుగాని నిరాకరించుటకు పురపాలక సంఘమునకు సర్వహక్కులు గలిగి యున్నారు.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పని పేరు	ధరావత్తు ప్రథమ ధరావత్తు	ధరావత్తు తదుపరి ధరావత్తు	టెండరు ఫారము వెల	పనివిపూర్తి చేయు కాలము
1.	పాతగవర్నమెంటు ఆసుపత్రి స్థలములో 1'0 బ్లాకులు అవగా 140 విడి టేబుల్ మార్కెట్టు స్టాల్స్ కట్టుటకు	8650/-	ఎస్.టి.ఓ. 8650/-	75-00 3-00 78-00	9 మాసములు

(సం) ఎ. సుబ్బారావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

పల్లెలు-బస్తీలు

ఉపాధ్యాయులకు సన్మానం

కరీంనగర్, సెప్టెంబరు 26— కరీంనగర్ లయన్సు క్లబ్బువారు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యారంగంలో ఎనలేని సేవచేసినందుకు గాను శ్రీ అనుముల కృష్ణమూర్తి ప్రిన్సిపాలు, ప్రభుత్వ జూనియర్ కాలేజి సుల్తానాబాద్ శ్రీ వి. యల్. యన్. శాస్త్రిని ఉచితరీతిన సన్మానించారు. శ్రీ బొమ్మ వెంకటేశ్వర్ అడ్వొకేటు ఉపాధ్యాయులను పూలమాలలంకృతులను చేశారు. శ్రీషేగిరిరావు క్లబ్ ఉపాధ్యాయులను శాలువాలతో ఉచితరీతిన సన్మానించారు. శ్రీ ఎ. రంగాచారి (అధ్యక్షులు) సమావేశానికి అధ్యక్షతవహించారు.

అభినందన సభ

గిద్దలూరు, సెప్టెంబరు 26— తాడికొండ రెసిడెన్షియల్ స్కూల్ ఎనిమిదవ తరగతిలో చేర్చుకోవడానికి జూలైలో జరిపిన పోటీ పరీక్షలో ప్రకాశం జిల్లా గిద్దలూరు శ్రీ వివేకానంద మాధ్యమిక పాఠశాల నుంచి ఇరువురు విద్యార్థులను మొదటివారుగా ఎన్నికయారు. వారిలో ఒకరు శ్రీ వివేకానంద కళాశాల అధ్యాపకులు శ్రీ వెంకటరెడ్డి కుమారుడు విజయభాస్కరరెడ్డి. రెండవ విద్యార్థి స్థానిక న్యాయవాది శ్రీ తురగా రామచంద్రరావు కుమారుడు రాజశేఖరప్రసాద్. వీరికి వీడ్కోలు సందర్భంగా పాఠశాల ఆవరణంలో జరిగిన అభినందన సభకు ప్రిన్సిపాల్ శ్రీ పి. నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. వెంగయ్య ప్రసంగించారు.

ఉపాధ్యాయుల సంఘం

బెల్లంపల్లి, సెప్టెంబరు 26—ఇటీవల ఆసిఫాబాద్ తాలూకా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎన్నికలు ఇక్కడకు సమీపాన వున్న రెబ్బెనగ్రామంలో జరిగాయి. ఆదిలాబాద్ జిల్లా రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ పి. నారాయణ పర్యవేక్షించారు. ఈ కింది కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయినది. అధ్యక్షులు: శ్రీ వామనమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ డి. సుగుణాకరరావు, శ్రీ లక్ష్మారెడ్డి, కార్యదర్శి: శ్రీ నాగుల గాంధరసయ్య, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎం. సాంబయ్య, శ్రీ మృత్యుంజయ మూర్తి, కోశాధికారి: శ్రీ పి. ఇజ్రాయిల్.

మార్కెట్ కమిటీ

మహబూబాబాద్, సెప్టెంబర్ 26— ఇటీవల స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీకి అధ్యక్షులుగా శ్రీ వి. రంగన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆకుల లక్ష్మయ్య ఎన్నికయ్యారు. వీరిద్దరు జనతాపార్టీకి చెందినవారు.

రాష్ట్ర గవర్నరుతో విదేశీ ప్రతినిధుల సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26—ఆంధ్రప్రదేశ్‌లోని వినోద పర్యటన అభివృద్ధికి అవకాశాలను అంచనా వేయడంలో సహా, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి వంటి అనేక అంశాలను గురించి విదేశీ పర్యాటనపనే జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు, టెలివిజన్ కళాకారులు 20 మందితోకూడిన పర్యటన ప్రతినిధుల బృందం గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీతో నిన్న ఇక్కడ ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

ఈదేశంలో తమ ప్రప్రథమ పర్యటనపై తమ భావాలను వ్యక్తంచేస్తూ బృందంలోని ఒక ప్రతినిధి భారతదేశంలో ఆతిథ్యంబాగా ఘనీయంగా వున్నదని అన్నారు.

ఇరవైమంది సభ్యులుగల ఈ ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు రోజులపాటు పర్యటించే నిమిత్తం మొన్న వచ్చారు. ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్ లైన్స్ యాత్రికశాఖలు సహకారంతో భారత ప్రభుత్వయాత్రికశాఖ మద్రాసు వద్ద ఒక సెమినార్ నిర్వహించిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఈ పర్యటనను తమ సౌజన్యంతో నిర్వహించింది. మనదేశంలో పర్యటనలను మెరుగు పరచడంకోసం, విదేశీయాత్రికులను ఆకర్షించే విధానాన్ని దృష్టిలో వుంచుకొని, 60 మంది ఆహ్వానితులు, మూడు బృందాలుగాచీలి, వాటిలో ఒకటి మన రాష్ట్రంలో పర్యటిస్తున్నది.

బొబ్బిలిలో నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ సూర్యారావు ఆస్పత్రికి తరలింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బొబ్బిలి, సెప్టెంబరు 26— బొబ్బిలి సమీపంలోని సీతానగరం చక్కెర మిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనికోరుతూ గత ఏడు రోజులుగా నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ సి.హెచ్. వి. సూర్యారావును పోలీసులు నిన్న సాయంత్రం బలవంతంగా ఆస్పత్రిలో చేర్చారు. ప్రభుత్వ చర్యను కార్మిక సంఘం ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు.

శ్రీ సూర్యారావు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా తయారైందని. అందువల్ల ఆయన ప్రాణరక్షణ కోసం ఆయనను తప్పనిసరిగా ఆస్పత్రిలో చేర్చవలసి వచ్చిందని పోలీసు అధికారులు పేర్కొన్నారు.

దాదాపు వెయ్యిమంది చక్కెర మిల్లు కార్మికులు శ్రీ సూర్యారావును పోలీసులు తీసుకొని వెళ్ళకుండా ఆయన నిరాహార దీక్ష సాగిస్తున్న శిబిరాన్ని చుట్టుముట్టారు. అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

శ్రీ సూర్యారావును పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తీసుకువెళ్ళడాన్ని పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ కె.ఎస్. తిలక్ ఖండించారు. శ్రీ సూర్యారావు స్థానంలో చక్కెరమిల్లు కార్మికుడు శ్రీ దాసెర హరి నిరాహారదీక్ష ప్రారంభించారు.

నెల్లూరు జిల్లాలో గృహ వసతి కమిటి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 26— షెడ్యూల్డు కులాల, ఇళ్ళ కాలనీల నిర్మాణంలో క్రాస్ ప్రోగ్రాంలు అమలుపరచడంలో అనేక అవకతవకలు జరిగినట్టు రాష్ట్రశాసన మండలి గృహవసతి కమిటి చైర్మన్ శ్రీ ఎ. చక్రపాణి ఇక్కడ మొన్న వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌లో హరిజనులకై నిర్మాణం గావించిన 55,548 ఇళ్ళలోనూ 4,490 ఇళ్ళు ఇంతవరకు ఎవరూ స్వాధీన పరచుకోలేదని శ్రీ చక్రపాణి ఇక్కడ జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

హరిజనులు ఆక్రమించుకొన్న, కాలకాలనీలో మంచినీటి సౌకర్యంతో పాటు కాలనీలలో రోడ్లనిర్మాణం కూడా జరిగిందని అన్నారు. శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం తాలూకాలో కాలనీలను ఆక్రమించుకున్నవారు వారి ఇళ్ళను పరిశుభ్రంగా వుంచడంతోపాటు, వారిఇళ్ళ వైశాల్యాన్ని కూడా పెంచుకున్నారని అన్నారు. పల్లపు ప్రాంతాలలో నిర్మాణం జరిగిన హరిజన కాలనీలను ఊరికి దూరంగా నిర్మించిన కాలనీలను, వర్షం వల్ల ఇళ్ళు కాదుచున్న కాలనీలను, ఆక్రమించుకొనుటకు హరిజనులు ముందుకు రావటంలేదని ఆయన అన్నారు.

కమిటీ చైర్మన్ శ్రీ చక్రపాణి చెంత పట్టుకు శ్రీ కె. రోశయ్య, శ్రీ జి. వి. కృష్ణారావు, శ్రీ జయ్యర్‌దాస్, శ్రీ వి. వెంకటరెడ్డి, శ్రీ ఎల్ ఎస్. రాజు, శ్రీ మిర్ అక్బర్ అలి సనీర్ వున్నారు.

కమిటీసభ్యులు నెల్లూరు తాలూకాలోని మనుబోలు, వర్వేపల్లి గ్రామాలకు చెందిన హరిజన కాలనీలను, ఆత్మకూరు తాలూకాకు చెందిన అమ్మవారిపాలెం, ఉదయగిరి తాలూకాలోని వింజమూరు, బార్‌కొండ గ్రామాలను, ఆలి కాక, కోవూరు, కావలి తాలూకాలలోని హరిజనవాడలను సందర్శించారు.

నెల్లూరు తాలూకా హరిజనవాడల్లో నిర్మించిన ఇళ్ళు సంతృప్తికరంగా వున్నాయని అన్నారు.

ఉప్పుకొఠారులలో పనిచేసేవారి జీతాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు26— రాష్ట్ర ప్రభుత్వం ఉప్పు కొఠారులలో పనిచేసే సిబ్బందికి జీతాలను ఈ విధంగా సవరించింది:

నెలవారి జీతాలు పంపు డైవర్లకు 165-00 రూపాయలు ఆయిల్ మెన్ 142-00 క్లీనర్లు 138-00, వాచ్‌మెన్ 135-00, ఎక్కౌంటెంట్. 285-00, గుమాస్తాలు 187-50 రూపాయలు

రోజువారి పనిలో పెట్టుకునే శ్రీపుదుమలకు రోజుకు 4-50 రూపాయలు కూలి ఇచ్చే నిర్ణయం.

కొఠారులలో ఉప్పు డెలివరి గతిపెకు 68-80 రూపాయలుగా నిర్ణయించారు.

విశేషవార్తలు

ధాన్యం—బియ్యం

విజయవాడ, సెప్టెంబరు 26—

అక్కుళ్ళు ధాన్యం క్వింటాల్	93-00
మసూరి "	112-00
మసూరి బియ్యం	195-00
అక్కుళ్ళు "	160-00

తాడేపల్లిగూడెం

మసూరి (ధాన్యం) క్వింటాలు	120-00
అక్కుళ్లు	106-67
మసూరి (బియ్యం)	196-00
అక్కుళ్ళు	168-00

కాకినాడ

మసూరి (ధాన్యం)	124-00
అక్కుళ్ళు	110-00
మసూరి (బియ్యం)	2 0-00
అక్కుళ్ళు	180-00

అపరాలు

విజయవాడ, సెప్టెంబరు 26—

కందులు క్వింటాల్	281-00
మినుములు	275-00
పెసలు	205-00
పెసగలు	205-00

ఒంగోలు

కందులు	290-00
మినుములు	281-00
పెసలు	280-00

వేరుసెనగ

అనుదాలవలస	200-00
కడప	240-00
ఆదోని	224-00

వేరుసెనగగూనె

విజయవాడ, సెప్టెంబరు 26—

విజయవాడ	79-00
విజయనగరం	768-00
నరసరావుపేట	780-00

ధనియాలు

విజయవాడ	750-00
గుంటూరు	875-00

పొగాకు

విజయవాడ (ఉత్తరాది)	700-00

మిర్చి

విజయవాడ	ఒకటవ రకం	790-00
	రెండవ రకం	650-00
గుంటూరు	ఒకటవ రకం	760-00
	రెండవ రకం	625-00

పసుపుకొమ్ములు

దుగ్గిరాల	890-00

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	900-00	1000-00
పాలకొల్లు	825-00	950-00

బెల్లం

అనకాపల్లి	మొదటి రకం	149-00
	రెండవ రకం	130-00
	మూడవ రకం	115-00
హిందూపురం	ఒకటవ రకం	195-00
	రెండవ రకం	170-00
	మూడవరకం	130-00

నార

అనుదాలవలస	ఒకటవరకం	152-00
	రెండవ రకం	144-00
	మూడవ రకం	133-00

ఉల్లిపాయలు

తాడేపల్లిగూడెం	125-00
కడప	104-00

చేనేత వస్త్రం పేరుతో మిల్లు బట్టల అమ్మకానికి యత్నం

పారిశ్రామిక సమాఖ్య నాయకుని హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, సెప్టెంబరు 26—రాష్ట్రంలో చేనేత కార్మికుల వద్ద అమ్మడు పోకుండా విల్వ వుండిపోయిన మద్రాసు గళ్ళ పొక్కా వస్త్రాలను కొనుగోలుచేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆసరాగా తీసుకుని, కొందరు ఇటీవలి వారాలలో కేరళ, తమిళనాడులలో తయారైన మరమగ్గాల వస్త్రాన్ని తెనాలి, మంగళగిరి, చీరాలలో చేనేత వస్త్రంగా అమ్మే నిమిత్తం లారీలకొద్దీ తీసుకువచ్చినట్టు ఆంధ్రప్రదేశ్ చేనేత పారిశ్రామిక సమాఖ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ బి. రంగయ్య మొన్న ఇక్కడ చెప్పారు.

ఇది ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేయడమేనని, ప్రభుత్వ నిధులను దుర్వినియోగపరచడమేనని ఆయన ఆరోపించారు. చేనేత పరిశ్రమకు వున్న పేరు ప్రఖ్యాతులను చెడగొట్టవలదని ఆయన రాష్ట్రంలో చేనేత పారిశ్రామికవేత్తలను విజ్ఞప్తి చేశారు.

చేనేత రంగంలో స్వార్థపరుల ఈ కుట్రను గమనించవలసిందిగా శ్రీరంగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు మరమగ్గాలతో తయారైన, తమిళనాడులో మూడేళ్ళుగా అమ్ముడుపోక విల్వ వుండిపోయిన ఈ గళ్ళ వస్త్రాన్ని అరేదు చేయకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు కొన్నాళ్ల ఆంధ్రలోని మాస్టర్ వీవర్స్ ద్వారా తమిళనాడు వ్యాపారులు ఈ వస్త్రాలను మార్కెట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు.

నిర్ణీత ప్రమాణాలుగల చేనేత వస్త్రాన్నే కొనుగోలు చేయవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. నిరుద్యోగులైన చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

మరిపెడ సమితిలో దుర్భిక్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబాబాద్, సెప్టెంబరు 26— ఇటీవల మరిపెడ సమితి పర్యటన, సమావేశం టి. డి. పి. మొహమ్మద్ యూనస్ అధ్యక్షతన జరిగినది.

సమితి ప్రాంతంలో వున్న మొత్తం 344 చెరువుల కింద దాదాపు 28 వేల ఎకరాల వరి సాగు కావలసి వుండగా కొంత విస్తీర్ణంలో మాత్రమే సాగుచేశారని. ప్రస్తుతం చెరువులు, కుంటలలో నీరు లేనందున వేసిన నారిమళ్లు పూర్తిగా ఎండిపోయాయని. బావులలో కూడ వర్షాభావంవల్ల పెట్ట సాగు చేయలేదని పంచాయతీల సర్పంచులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా పరిగణించి కరవు నివారణ చర్యలనుపత్రరూపే గైకొనవలెనని, చారుడుకాలాలను ప్రతి గ్రామంలో ఏర్పాటుచేయవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఆస్పత్రి నుంచి 600 మందు సీసాలు మాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మహబూబాబాద్, సెప్టెంబరు 26— ఇక్కడి ప్రభుత్వం ఆస్పత్రిలో ఇటీవల రాత్రి దొంగతనం జరిగింది. అల్మారాలో వున్న మందులలోనుంచి నాలుగు వందల మిక్సర్లు ఇంజెక్షన్ సీసాలు, రెండువందల మివిడాక్స్ మందుసీసాలుమాయమయ్యాయి.

పెద్దపూర పంచాయతీ సమితి సర్పంచ్‌లు జనతా పార్టీలో చేరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, సెప్టెంబరు 26— నల్లగొండజిల్లా పెద్దపూర పంచాయతీ సమితికి చెందిన 14 మంది సర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి జనతాపార్టీలో చేరుటకు నిర్ణయించుకున్నట్లు జిల్లా జనతాపార్టీ నాయకులు శ్రీ మారెడ్డి వెంకటరెడ్డి తెలియచేశారు.

విడమనూరు సర్పంచ్ శ్రీ యం. వెంకటరెడ్డి లోక్‌సభ ఎన్నికల ముందే జనతాపార్టీలో చేరారు. మరి మగ్గురు సర్పంచ్‌లు జనతా పార్టీలో చేరుటకు తమ సంసిద్ధతను వెలిబుచ్చినట్టు ఆయన తెలియ చేశారు. సర్పంచ్‌ల అధిక సంఖ్యలో జనతా పార్టీలో చేరటంవల్ల సమితిలో కాంగ్రెసు సంఖ్యాబలం తగ్గింది

ఈ దిగువ తెలియచేసిన సర్పంచ్‌లు జనతాపార్టీ కార్యక్రమాల పట్ల సంతృప్తి చెందారు:

శ్రీ పిల్లంచర్ల కోటయ్య (పేరూరు). శ్రీ వానగంటి నారాయణ (ఖుష్వారం) శ్రీ రాపోలు రామలింగయ్య (ఎర్రపల్లి). శ్రీ మురళి నారాయణరావు (తుర్కపల్లి). శ్రీ బి. లక్ష్మారెడ్డి (పాలెం). శ్రీ యం సురేంద్రరెడ్డి (పూర్వాక). శ్రీ మంచుకొండ రాములు (వలకుర్తి). శ్రీ లింగం పెదలక్ష్మయ్య (ఇబ్రహీంపట్నం). శ్రీ యాదుల నరశింహారెడ్డి (నిమగంట్ల). శ్రీ యం. జానరెడ్డి (మర్రిపల్లి) శ్రీ జి జనమలయ్య (ఆల్వాల). శ్రీ సి. హెచ్. మల్లారెడ్డి (తిప్పలంమర్రి). శ్రీ జి గోపాలరావు (కొత్తూరు). శ్రీ గజ్జల నరశింహారెడ్డి (శ్రీరాంపల్లి).

ఆంధ్ర యూనివర్శిటీలో కొత్త కోర్సులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 26— ఆంధ్ర యూనివర్శిటి లా కాలేజిలో లోకల్ అడ్మినిస్ట్రేషన్ డిప్లొమా కోర్సును త్వరలో ప్రారంభించ నున్నట్టు విశ్వవిద్యాలయంలో న్యాయశాఖాధిపతి ప్రొఫెసర్ బి. ఎస్. మూర్తి వెల్లడించారు.

ఎం. ఎల్. కోర్సును పరిశోధన ప్రాతిపదికపై పునర్వ్యవస్థీకరించుం జరుగుతుందనికూడా ఆయన అన్నారు.

కొత్తగా టూర్సేషన్ లా, లేబర్ లా కోర్సులుకూడా త్వరలో ప్రారంభించ నున్నట్టు శ్రీ మూర్తి పేర్కొన్నారు.

స్థానిక ఎ. సి కాలేజీలో విద్యార్థి సంఘం ప్రారంభోత్సవానికి శ్రీ మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై తన ప్రసంగంలో పై విషయాలు వెల్లడించారు.

నాగార్జున యూనివర్శిటి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలయ్య కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. సమావేశానికి కళాశాల తాత్కాలిక ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. ప్రసాదరావు అధ్యక్షత వహించారు. లా కాలేజి లెక్చరర్ శ్రీ జొన్నలగడ్డ బోడి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తొలుత విద్యార్థి సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్ ధాన్యకరావు స్వాగతించారు. శ్రీ జి కృష్ణమూర్తి నివేదికను సమర్పించారు శ్రీ కె. వి చారుమూర్తి సంగీత కచేరి కావించారు. విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. విశ్వరావు వందన సమర్పణ కావించారు.

లా కోర్సులో సెమెస్టర్ పద్ధతి ప్రవేశపెట్టాలని విద్యార్థులు అధికారులతో వాదించారు.

లారీ క్లీనర్ ఎస్టి మృతి

కరీంనగర్, సెప్టెంబరు 26— ఇటీవల కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ శివార్లలో లారీ టీరాని వద్ద అక్కడికక్కడే మరణించిన సుల్తానాబాద్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె రాజమౌళి పర్యాప్తు చేస్తున్నారు.

ఆత్యయికస్థితి కాలంలో అత్యాచారాలు

ప్రధాని వివరణ

కొచ్చిన్, సెప్టెంబరు 26 — ఆత్యయికస్థితి కాలంలో దేశమంతటా జరిగిన అత్యాచారాల గురించి షా కమిషన్ విచారిస్తున్న దృష్ట్యా, కేరళలో అత్యాచారాల గురించి దర్యాప్తుకు మరొక సంస్థను నియమించవలసిన అవసరం లేదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడి చెప్పారు

కేరళ జనతా పార్టీ కోర్కె గురించి శ్రీ మొరార్జీదేశాయ్ దృష్టికి తీసుకురాగా, "వారు అలా అడిగి వుండే సరైన విజ్ఞప్తి కాదు" అని వ్యాఖ్యానించారు.

శ్రీ పి. నరసారెడ్డి

నెల్లూరు, సెప్టెంబరు 26—నిన్న మధ్యాహ్నం అనంతపురం నుంచి ఇక్కడకు వచ్చిన రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ పి నరసారెడ్డిని ప్రభుత్వ ఆస్పత్రికి చెందిన డాక్టర్ల బృందం ఎలీషించినట్టు జిల్లా కలెక్టర్ శ్రీ సి. అప్పనరావు ఒక పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రి శ్రీ నరసారెడ్డి పూర్తిగా అలసట చెందినట్టు వైద్య పరీక్షలవల్ల తేలిందని, ఒకరోజు ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకోవలసిందని డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారని శ్రీ కె రాజమౌళి పర్యాప్తు చేస్తున్నారు.

అమెరికా ప్రతిపాదనకు ఇజ్రాయెల్ ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబరు 26—పశ్చిమాసియా సమస్యపై జినీవా సభ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలో ఇజ్రాయెల్ ఆమోదించినట్టు విదేశాంగమంత్రి మోషే డయాన్ ఇక్కడ చెప్పారు.

సి. బి ఎస్. టెలివిజన్ కార్యక్రమంలో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జినీవా మహాసభ ఏర్పాటుచేయాలన్న అమెరికా ప్రతిపాదనను ఇజ్రాయెల్ ఆమోదించడానికిగల కారణాలను మోషేడయాన్ వివరించారు.

ఈజిప్టు, సిరియా, జోర్డాన్, పాలస్తీనా ప్రతినిధి వర్గం ఇజ్రాయెల్ ప్రతినిధులతో చర్చలు జరపడానికి అమెరికా ఈ ప్రతిపాదనలను చేసింది.

అమెరికా ప్రతిపాదనను అరబ్ రాజ్యాలు ఇంకా ఆమోదించలేదని, ఏమైనా సమైక్య అరబ్ ప్రతినిధివర్గంతో చర్చలు జరపడం ఈ సంప్రతింపులలో వుండక పోవచ్చునని శ్రీ డయాన్ అన్నారు.

పశ్చిమాసియ

ఆగ్నేయ రైల్వే (విద్యుద్దీకరణ) టెండరు నోటీసు

వాల్తేరు-కిరందుల్ రైల్వే విద్యుద్దీకరణకు సంబంధించి దిగువ పనులు నిర్వహించుటకు నిలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

1. టెండరు నోటీసు నెం. 68/WKRE/ENC/WAT/77 ఏర్పాటు మొదలగు వాటిలో మట్టి పనితో కలుపుకొని శాశ్వత మరియు తాత్కాలిక సివిల్ ఇంజనీరింగు స్ట్రక్చర్ల నిర్మాణం మరియు గోరాపూర్ (మినహాయించుకొని) మరియు యనాబార్ (కలుపుకొని) మధ్య స్టేషన్‌లో వదువ స్టేషన్‌వద్ద పనులు మినహాయించుకొని ఇతర మిస్‌లేనియస్ పనులు.

2. టెండరు నోటీసు నెం. 69/WKRE/ENC/WAT/77 ఏర్పాటు మొదలగు వాటిలో మట్టి పనితో కలుపుకొని శాశ్వత మరియు తాత్కాలిక సివిల్ ఇంజనీరింగు స్ట్రక్చర్ల నిర్మాణం మరియు మవాబార్ (మినహాయించుకొని) మరియు జగదల్‌పూర్ (మినహాయించుకొని) మధ్య సెక్షన్‌లో ఇతర మిస్‌లేనియస్ పనులు

3. టెండరు నోటీసు నెం: 70/WKRE/ENC/WAT/77 ఏర్పాటులో మట్టి పనితో కలుపుకొని కంట్రోలు రూము జనరేటర్ షెడ్ వగైరాలతో శాశ్వత మరియు తాత్కాలిక సివిల్ ఇంజనీరింగు స్ట్రక్చర్ల నిర్మాణం మరియు వదువ స్టేషన్ వద్ద ఇతర మిస్‌లేనియస్ పనులు.

ఐటమ్ నెంబరు 1, 2, 3 లకు సుమారు విలువ వరుసగా రు. 1,20,000/-, రు. 1,40,000/-, రు 60 000/- ఐటమ్ నెంబర్లు 1, 2 మరియు 3 లకు ధరావత్తు వరుసగా రు 3,000/- రు 3-500 మరియు రు 1.500/-

టెండర్లు దిగువ తెలియపర్చబడిన వారి కార్యాలయము వద్ద ది 28-10-77 గం 15-00ల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు గం 15-30 లకు తెరవబడును,

ప్రతి పనికి టెండరు డాక్యుమెంట్లు దిగువ తెలియవర్చబడినవారి కార్యాలయము నుండి ది 28-10-77 గం 12-00ల వరకు ఏకెం ఎవిచేయు దినమందు టెండరు సెట్టు ఒకటికి రు 10/- (వాపసు ఇవ్వబడదు.) డివిజనల్ పే మాస్టర్, యస్. ఇ. రైల్వే. వాల్తేరు (ఆర్‌యస్) వారికి స్వయంగా లేదా మనీఆర్డరు ద్వారా చెల్లించునట్లు రశీదు దాఖలు వరచి పొందవచ్చును

ఇంజనీర్-ఇన్-చీఫ్,
వాల్తేరు-కిరందుల్ రైల్వే విద్యుద్దీకరణ,
వాల్తేరు

రాష్ట్ర గవర్నరు పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు—26 రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీ ఈ నెల 28వ తేదీన ఇక్కడనుంచి కరీంనగర్ బయలుదేరి వెళతారు. ఆ రోజు ఆమె దిగువ మనేరుడామ్ స్థలాన్ని సందర్శిస్తారు. ఆ సాయంత్రం ఆమె దక్షిణ కాళ్వాడీప్‌కట్ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత చెగల్ కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

29వ తేదీన కరీంనగర్‌లో ఆర్కియాలజికల్ మ్యూజియం, జిల్లా సెషన్స్ కోర్టులను సందర్శిస్తారు. ఆ తర్వాత రామగుండం బయలుదేరి వెళతారు. ఉదయం 11.00 గంటలకు థర్మల్ స్టేషన్‌ను సందర్శిస్తారు. 12, 15 గంటలకు ఎరువుల సంస్థ ఆసుపత్రి భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు.

ఆదేరోజు సాయంత్రం కరీంనగర్‌లో మునిసిపల్ గ్రౌండ్‌కు ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తర్వాత సి. ఎస్. వి ఆర్ పథకం కింద చిన్న రైస్‌మిల్లులకు ప్రారంభోత్సవం చేస్తారు.

30వ తేదీ ఉదయం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరిస్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం రాజధానికి తిరిగి వస్తారు.

ఇండియన్ సోషలిస్టుపార్టీ ఏర్పాటు

బొంబాయి, సెప్టెంబరు 26—కాంగ్రెసు జనతాపార్టీలకు ప్రత్యామ్నాయంగా ఇండియన్ సోషలిస్టుపార్టీని ఏర్పాటుచేసినట్లు బీహార్‌కు చెందిన ఇద్దరు నాయకులు—శ్రీ భోలా ప్రసాద్ సింగ్, డాక్టర్ ఎం. ఎ. హకొయిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తమ జీవితకాలం ఎవరితోనైతే సిద్ధాంతపరమైన పోరాటం జరిపారో వారికి అధికారాన్ని కట్టబెట్టడానికిబదులు జాతీయ సోషలిస్టు ఉద్యమం ఏర్పాటుకు యత్నించాలని వారు తమ మిత్రులకు విజ్ఞప్తిచేశారు.

ఈ నెలారంభంలోను కలకత్తా వెళ్ళినప్పుడు కొత్తపార్టీ ఏర్పాటు గురించి ఫార్వర్డ్‌బ్లాక్. ఆర్. ఎస్ పి., ఎస్. యు. సి. లతో చర్చలు జరిపినట్లు వారు పేర్కొన్నారు.

ప్రపంచ బాలల చిత్రలేఖనం పోటీలలో జపాన్ బాలికకు రాష్ట్రపతి స్వర్ణ పతకం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26 — శంకర్ అంతర్జాతీయ బాలల చిత్రలేఖనం 28 వ పోటీలలో జపాన్‌కు చెందిన 15 సంవత్సరాల బాలిక మిస్ మై నాగసావా భారత రాష్ట్రపతి బంగారు పతకాన్ని గెలుచుకున్నది.

మిస్ నాగసావా చిత్రించిన "మై ఫ్రెండ్" అన్న చిత్రానికి ఈ బహుమతి లభించింది. అత్యంత ప్రతిష్ఠాకరమైన ఈ అవార్డును గెలుచుకున్న జాపనీస్ బాలికలలో మిస్ నాగసావా నాల్గవది. 1953, 1954, 1963 సంవత్సరాలలో జపాన్‌కు చెందిన బాలికలకు రాష్ట్రపతి బంగారు పతకం లభించింది.

1976 సంవత్సరానికి చెందే ఈ అవార్డులను మొన్న ఇక్కడ ప్రకటించారు. యాభై అవార్డులను గెలుచుకున్న జపాన్ ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది.

భారతీయ పంతతికి చెందిన 13 సంవత్సరాల కెనడా బాలుడు నారాయణ సుబ్రహ్మణ్యం రచించిన చరిత్రాత్మక నాటకం "ది మ్యారేజ్ ఆఫ్ మేరీ ట్యూడర్"కు భారత ఉప రాష్ట్రపతి బంగారు పతకం లభించింది. 1954, 1962 సంవత్సరాలలోకూడా ఈ అవార్డు కెనడియన్లకు లభించింది.

16 దేశాలకు చెందిన 22 మంది పిల్లలు చిత్రించిన చిత్రాలకు జవహర్ లాల్ నెహ్రూ స్మారక బంగారు పతకాలు లభించాయి.

గత 28 సంవత్సరాలుగా ఈ పోటీలు జరుగుతున్నాయి. గత సంవత్సరం జరిగిన ఈ పోటీలలో 74 దేశాలకు చెందిన 744 మంది పిల్లలకు బహుమతులు ప్రకటించారు. వీటిలో 662 చిత్రలేఖనానికి సంబంధించినవికాగా, మిగిలిన 82 సాహిత్యానికి సంబంధించినవి

మొత్తం బహుమతులలో 24 స్వర్ణ పతకాలు, 212 రజత పతకాలు, 452 బహుమతు లున్నాయి.

1949 నుంచి "శంకర్స్ వీక్లీ" నిర్వహిస్తున్న ఈ పోటీలను జవహర్ లాల్ నెహ్రూ స్మారకనిధి నిర్వహించింది. 1976 సంవత్సరానికి జరిగిన పోటీలకు దాదాపు నూరు దేశాలనుంచి 1,50,000 ఎంట్రీలు వచ్చాయి.

కొందరు పిల్లలు బహుమతులను క్రమం తప్పకుండా గెలుచుకుంటున్నారు వారిలో అర్జెంటీనాకు చెందిన కార్లాస్ ఎన్రిక్ లాబర్టే ఒకరు.

తూర్పు జర్మనీకి చెందిన ఎల్కే డిర్క్సెన్ అనే బాలిక 1969 నుంచి వరుసగా బహుమతులను గెలుచుకుంటున్నది 1975 లో ఆమెకు భారత రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది నెహ్రూ అవార్డులను ఆమె నాలుగు సార్లు గెలుచుకున్నది.

హైదరాబాద్ బాలికలకు బహుమతులు

హైదరాబాద్‌కు చెందిన రెడ్డిపిస్టర్స్ సుధ, పద్మ చెరి ఎనిమిది బహుమతులను గెలుచుకున్నారు. మన దేశానికి చెందిన పిల్లలలో ఎక్కువ బహుమతులు గెలుచుకున్నది వీరే

రాష్ట్ర జనతా పార్టీలో విభేదాల పరిష్కారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26— ఆంధ్రప్రదేశ్ జనతాపార్టీ కమిటీలో ఇటీవల మరి 20 మందిని చేర్చడంద్వారా కేంద్ర జనతాపార్టీ విభేదాలనుపరిష్కరించగల్గింది. విస్తరణ జరిగినతర్వాతకమిటీలో, కాంగ్రెస్ నుంచి జనతాపార్టీలో చేరిన వారితో పహాదాదాపు కాపన పక్షులందరు వున్నారు.

శ్రీ జైపాల్ రెడ్డి, శ్రీ సాగి సూర్యనారాయణరాజు వంటి ప్రముఖులకు కూడా కమిటీలో స్థానం లభించింది. 67 మంది సభ్యులున్న ఈ కమిలో మరొకరిని కూడా చేర్చుకుంటారు.

21వ సభ్యుని పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నిర్ణయించిన తర్వాత కమిటీ విస్తరణ గురించి లాంఛనంగా ప్రకటన చేస్తారు కమిటీ విస్తరణ జరిగిన తర్వాత అన్ని వర్గాలు సంతృప్తిగా వున్నాయి, పార్టీ పటిష్టంగా, సమగ్రంగా వుండగలదని, రానున్న అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనగలదని శ్రీ చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తిచేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం కొద్దివారాలు మాత్రమే రాష్ట్రకమిటీ అధ్యక్షులుగా పని చేస్తారని, ఆ తర్వాత రాష్ట్ర గవర్నరు వెళ్ళవచ్చున్న పుకార్లను ప్రస్తావించగా శ్రీ చంద్రశేఖర్ ఆశ్చర్యంవ్యక్తంచేశారు. తనకు అటువంటి సమాచారం తెలియదన్నారు.

జనతా అన్నం పొట్లాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26— రాష్ట్ర ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ప్రెస్ వద్ద నున్న జనతా అన్నం పొట్లాల అమ్మకపు కేంద్రానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు ప్రెస్ కార్మికులకు మాత్ర అన్నం పొట్లాలను పంపిపెట్టారు.

ఈ ఉత్సవంలో ప్రెస్ డైరెక్టరు శ్రీ వి. ఎస్, రామస్వామి, జనతాసేవాసంఘం కార్యకర్తలు శ్రీయుతులు వి. వి రాఘవాచారి, డి. వి పుట్టాత్రి, డి వెంకటరత్నం, శ్రీమతి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయం టెన్నిస్ పోటీలు

జె. ఎన్. కె. వి. వి. జబల్‌పూర్‌పై నాగార్జున జట్టు విజయం

ధార్వార్, సెప్టెంబరు 26— దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ పురుషుల. మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలలో నిన్న రెండవ రోజు ఉదయం జరిగిన పురుషుల సింగిల్స్‌లో జె.ఎన్.కె వి.వి యూనివర్శిటీపై 5-3 స్కోరుతో నాగార్జున యూనివర్శిటీ విజయం సాధించింది.

ఇందోర్-కెరికట్ యూనివర్శిటీల మధ్య జరిగిన మరొక మ్యాచ్‌లో ఇందోర్ జట్టు 5-0 స్కోరు ఆధిక్యతతో గెలుపొందింది.

పురుషుల విభాగంలో జరిగిన ఇతర మ్యాచ్‌లలో పి. కె. వి. అకోలా జట్టుపై జివాజీ జట్టు 5-0 స్కోరుతో, మరఠ్వాడ జట్టుపై జబల్పూర్ జట్టు 5-2 స్కోరుతో, మరఠ్వాడ వ్యవసాయ విశ్వవిద్యాలయం జట్టుపై అన్నామలై జట్టు 5-0 స్కోరుతో ఉదయపూర్‌పై కేరళ 5-0 తో యు. పి. ఎస్. బెంగుళూరుపై గుజరాత్ జట్టు 5-0 స్కోరుతో, గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయంపై నాగపూర్ జట్టు 5-0 స్కోరు ఆధిక్యతతో గెలుపొందాయి

కేరళరాష్ట్ర అంతర్ మండలం క్రికెట్ పోటీలు

కోజికోడ్, సెప్టెంబరు 26— ఇక్కడి మంజేరి స్టేడియంలో జరిగిన రాష్ట్ర అంతర్ మండలం క్రికెట్ పోటీలలో నార్త్ జోన్‌పై ఆరువికెట ఆధిక్యతతో గెలుపొంది సౌత్ జోన్‌జట్టు ఛాంపియన్‌షిప్‌ను గెల్చుకున్నది.

నార్త్‌జోన్ జట్టు 165 నిముషాలలో ఆరు వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది కాగా సౌత్‌జోన్ జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది

దిలీప్ సర్దేశాయ్ బెనెఫిట్ మ్యాచ్

బొంబాయి, సెప్టెంబరు 26—ఎచ్చేనెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు జరిగే దిలీప్ సర్దేశాయ్ బెనెఫిట్ మ్యాచ్‌లో అయిదుగురు పాకిస్తాన్ క్రికెట్ ఆటగాళ్ళు పాల్గొనవచ్చు

ఈ మ్యాచ్‌లో పాల్గొనడానికి జావేద్, సాదిక్ మొహమ్మద్, సర్ఫ్‌రాజ్‌నవాజ్ తమ అంగీకారాన్ని తెలిపారని, వసీమ్ రాజా, వసీమ్‌బారీ కూడా మ్యాచ్‌లోపాల్గొనవచ్చునని దిలీప్ సర్దేశాయ్ విన్న పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ప్రసన్న మినహా మిగిలిన భారతీయ ఆటగాళ్ళు ఈ పోటీలో పాల్గొనడానికి అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు.

సలీమ్‌దురాని, జైసింహాంటి మాజీ టెస్ట్ స్టేడియంలు వుండే సర్దేశాయ్ జట్టుకు మన్సూర్ అలీఖాన్ ఎటాడీ నాయకత్వం వహిస్తారు

దులీప్ ట్రోఫీ క్రికెట్ పోటీ

ఈస్ట్‌జోన్‌పై సెంట్రల్‌జోన్ గెలుపు

జైపూర్ సెప్టెంబరు 26— ఇక్కడ జరిగిన దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో నిన్న సెంట్రల్‌జోన్ ఈస్ట్‌జోన్‌ను పది వికెట్ల తేడాతో ఓడించింది

స్కోరు: ఈస్ట్‌జోన్—224, రెండు వికెట్లకు 72

సెంట్రల్‌జోన్— 260, ఏకెట్ నష్టపోయిందా 38 పరుగులు

ఆట ముగియడానికి ఇంకా రోజున్నర గడువుండగానే సెంట్రల్‌జోన్ విజయం సాధించింది

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 28

విజయవాడ

ఉ॥ 8-30 ఎస్. పి ఆర్. విఠలరావు: గానం. మ॥ 12-40 చిత్రరంగిణి. సా॥ 9-15 జి సీతారామారావు: ప్రసంగం

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 లలిత సంగీతం: పేపలీ ప్రభాకరరావు 7-45 చిత్రసీమ, 8-00 నేతి శ్రీరామశర్మ: వయొలిన్, సా॥ 8-00 మాలతీ పద్మనాభరావు: గానం, ఆర్కెస్ట్ర మల్లికార్జునశర్మ: వయొలిన్, పి రామారావు: మృదంగం, 10-15 కె. ఇందిరా బాలభాగవతారిణి హరికథ.

హైదరాబాద్—బి

సా॥ 9-00 అమీర్ హుస్సేన్‌ఖాన్: ఠుమ్రీ

యువవాణి: ఉ॥ 7-10 లలిత సంగీతం: ఎం జమున. 7-25 విశ్వవిద్యాలయం విద్యార్థులకు, సా॥ 6-15 జి. విజయలక్ష్మి: గానం

విశాఖపట్టణం

మ॥ 12-40 ఐ. విజయేశ్వరరావు: గానం 1-10 పదురిమ. 1.30 మహిళా మండలి: కదంబ కార్యక్రమం—సమర్పణ విశాఖపట్టణం పోర్ట్‌లేడీస్ క్లబ్ సభ్యులు. సా॥ 9-30 రేడియో-నాటకం: హిందీ రూపకం-సమర్పణ: చిరంజీవ్.

మద్రాసు—ఎ

ఉ॥ 7-00 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి: గానం, 8-00 కె. ఎస్. నారాయణస్వామి: వీణ, పాల్గాట్ కె. కుంజుమణి. మృదంగం మ॥ 12-02 బంబత్తువేలి వి. రామచంద్ర భాగవతార్: గానం, 1-30 పద్మశ్రీ సిద్ధార్: గానం. 2-10 పి సి దక్షిణామూర్తి నాదస్వరం సి. టి సుందరం: తవిల్ నాదస్వరం, వి. టి. సుందరం: తవిల్.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd, Vijayawada-520010.
Editor: N anduri Ramamohana Rao

సర్వతోముఖంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

—ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి

కొచ్చిన్, సెప్టెంబర్ 26— గ్రామాలను సంతృప్తికరంగా అభివృద్ధిపరచి, గ్రామ ప్రాంతాలలోని జీవనపరిస్థితులను ఆనందభరితమైన మానవజీవనానికి యోగ్యమైన విధంగా తీర్చిదిద్దడానికి మన సమస్త శక్తులను కేంద్రీకరించవలసి వున్నదని మొన్న ప్రధాని శ్రీ మొరార్జీదేశాయి ఉద్ఘాటించారు.

కొచ్చిన్ నగరం శివార్లలో ట్రిక్కాకారవద్ద శివారు పట్టణ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ ప్రధాని సైవిధంగా అన్నారు. ఇలా చేయగలిగితేనే పట్టణ ప్రాంతాలలోని మురికివాడలను నిర్మూలించడానికి సాధ్యమవుతుందని ఆయనఅన్నారు.

రాష్ట్ర ప్రజలకు గృహవసతి కొరత తీర్చడానికై కేరళ ప్రభుత్వం చిత్తశుద్ధితో గృహనిర్మాణం చేపట్టడాన్ని ప్రధాని ప్రశంసించారు.

ఈ శివారు పట్టణంలో 135 కోట్ల రూపాయల ఖర్చుతో మూడువేల ఇండ్లని ర్మించాలన్నది కేరళ ప్రభుత్వం సంకల్పం.

మిగిలిన అన్ని విషయాలు కంటెగ్రామ ప్రాంతాల సముద్ధరణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ దేశాయి సూచించారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మేము ఇందుకోసమే కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

గ్రామప్రాంతాలలోనివారికి పూర్తిఉపాధి కల్పించడంనుంచితరతరమైనవిషయమనిఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయరంగాన్ని మరింతగా అభివృద్ధిపరచి, అధికోత్పత్తి సాధించగలిగితే: ప్రస్తుతానికిమూడు రెట్లు ఉపాధి కల్పనావకాశాలు హెచ్చుకాగలవని ప్రధాని పేర్కొన్నారు.

కాలడి సందర్శన

ఆది శంకరుల జన్మస్థానమైన కాలడి పట్టణానికి ప్రధాని శ్రీ దేశాయి నిన్న ఉదయం వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగతం లభించింది.

ప్రధాని శ్రీ దేశాయి శ్రీ రామ కృష్ణ అద్వైతాశ్రమంలో దాదాపు నలభై నిమిషాల సేపు గడిపారు. కొచ్చిన్ నుంచి ట్రిచర్ వెడుతూ మార్గమధ్యంలో ప్రధాని ఇక్కడ కొద్దిసేపు ఆగారు.

సాధ్యమైతే పచ్చే పార్లమెంటు సమావేశాలలోనే, పార్టీ మార్పిడిని నిషేధిస్తూ శాసనం రూపొందించడం జరగ గలదని ప్రధాని శ్రీ దేశాయి త్రివేంద్రంలో పేర్కొన్నారు. పూర్వపు ప్రభుత్వంవలె రాష్ట్రాలలో అధికారంలోవున్న ఇతర పార్టీల, ప్రభుత్వాలను పీడించకుండా జనతా ప్రభుత్వం అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో సహకార ధోరణిని అవలంబించగలదని ప్రధాని అన్నారు

తమిళనాడులో అలిండియా అన్నా డి. ఎం కె. ప్రభుత్వం పెక్కు అవినీతి చర్యలకు పాల్పడినట్టు ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎం కరుణానిధి మద్రాసులో ఒక బహిరంగసభలో ఆరోపించారు.

అన్నపూర్ణ పిక్చర్స్ ప్రేమలేఖలు చూడండి!
నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు దర్శకుడు కె. రాఘవేంద్రరావు సంగీతం సి. నారాయణరెడ్డి
"మనూ! నీకు దగ్గరగా వున్నంతసేపు ఏ ఆలోచనా వుండదు! నువ్వెళ్ళగానే ఏదో దిగులు! ముందు ముందు ఏం జరుగుతుందో అనే భయం!" సైకియాట్రిస్టు! రోపులి తలచుకుంటూ ఒకరోజు దిగులుపడటం ఎమిటి? ప్రతిక్షణం చిరాందమైన అనుభవంగా మార్చుకోవాలి!

ఆంధ్రజ్యోతి
1-10-1977 శనివారం సంచికలో ప్రారంభం
పాఠకులను అలరించగల
మరొక సరికొత్త
ధారావాహిక
'కథన కుతూహలం'
రచన:
భరాగో
ఈ ధారావాహిక ప్రతి శనివారం ప్రచురణ
తప్పక చదివి ఆనందించండి

పారడైజు బార్ & రెస్టారెంట్
3 వ రైలు, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 22338
గార్డెన్‌లో మాత్రమే తగ్గింపు ధరలు
చలవ డబుల్ గోల్డ్ బీరు రూ. 5-00
చలవ లార్జ్ బీరు రూ. 5-50
చలవ గోల్డెన్ ఈగిల్ బీరు రూ. 6-50
బ్రాందీ విస్కీ, జిన్, రమ్ నచ్చినవి ఎలకు లభించును.
Suvarna

త్వరలో! శ్రీ విఠల్ ప్రొడక్షన్స్
కనకదుర్గ పూజామహిమ
దర్శకత్వం బి. విఠలాచార్య
త్రిభాషలలో
VEERAM

VOLTAS
జోలోన®
కీటకసంహారి/తవిటిపురుగులనాశని
మీ ప్రత్తి పంట పెరుగుదలలో ప్రతి దశయందు ఈ క్రింద చూపబడిన హానికరమైన కీటకములనుండి రక్షణనిస్తుంది.
ఆకుముడత, ఆకు ఎండు మరియు పొలుసు పురుగు
మచ్చల పురుగు, కోలియోఫిస్, గులాబి పురుగు, దాసరి పురుగు, పొలుసు పురుగు మరియు ముక్కు పురుగు.
మచ్చల పురుగు, గులాబి పురుగు, హీలియోఫిస్, ఆకుచుట్ట పురుగు, దాశరి పురుగు, మరియు ఇతర ఆకుతిను గొంగళి పురుగులు, ఎర్ర నల్లి, బాదిన నల్లి, ముక్కు పురుగు, బొలుసు పురుగు, ఆకు ముడత మరియు తవిటి పురుగు.
జోలోన్ ప్రత్తి పంటను రసం పీల్చే, ఆకుతినే మరియు ప్రత్తి కాయలను నాశనముచేసే హానికరమైన కీటకముల నుండి శక్తి వంతముగా రక్షణ నిస్తుంది.
జోలోన్ చాల కాలము నిలిచి పని చేయుట వలన మరియు తెగుళ్లను శక్తి వంతముగా అరికట్టుట వలన పూడుపు చేకూరుస్తుంది.
జోలోన్ వివిధ క్రిమికీటకాల సహజ శత్రువులకు హానిచేయదు మరియు తేనెటీగలకు నిరపాయమైనది.
జోలోన్ 35% ఇసి మరియు 4% పొడి రూపములలో లభిస్తోంది.
మీ అవసరములకు మీ జోలోన్ డీలరును కలుసుకోండి.
®జోలోన్ రోన్-పౌలెంక్ ప్యాంట్ ప్రొడక్ట్స్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్
వోల్టాస్ లిమిటెడ్ అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్ 87/డి, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003 (ఆం.ప్ర)
జోలోన్‌ను జల్లండి క్రిమికీటకాల నుండి రక్షించండి.
VT 2285
లభించు ప్రదేశము: మైసూరు ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర), 26-6-18 పద్మావతి పాలెస్ వీధి, గాంధీనగరం, విజయవాడ-520 003; మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ (ఆంధ్ర) 28/1165, సూనపల్లి స్టేషన్ రోడ్, సంధ్యాల; మైసూర్ ఇన్‌సెక్టిసైడ్ కంపెనీ (ఆంధ్ర) 22, లాల్ బహదూర్ స్టేడియం, హైదరాబాద్-500 001.

సైయత్‌యన్ పిక్చర్స్
కాళిదాస్
ఉజ్జమకలల్
నేటిరాత్రి-8గం॥ పివిధభారతి-విజయవాడ-హైదరాబాద్ కేంద్రముల నుండి మీ అభిమాన నటుడు శ్రీ సత్యనారాయణ వ్యాఖ్యానముతో పై చిత్రంపై ప్రత్యేక కార్యక్రమం వినండి.

'దొంగలకు దొంగ'ను పెంటాడడానికి మరో దొంగ... సెప్టెంబర్ 29 న వస్తున్నాడు!
డూండీ సమర్పించు త్రిమూర్తి ప్రొడక్షన్స్
దొంగలకు దొంగ
దర్శకత్వం కె. యస్. ఆర్. దాస్
నిర్మాతలు వి. బాబ్జి, జి. సాంబశివరావు
DUPLE
నేటి నుండి విజయవాడ-లక్ష్మి టాకీసు మరియు మైనర్ ఎ. సి. లో ఉదయం 9-00 గంటల నుండి 10 గం॥ వరకు పై రెండు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ ఇవ్వబడును.

ఇండియన్ పాపులారిటీ పోటీ
ఎంట్రీ ఫీజు లేదు
సహాయమునకు 24 మొదటి బహుమతులు: 1. రాజదూత్ మోటార్ సైకిల్ మొత్తము గల సమానా లేదా టెలివిజన్. రెండవ బహుమతులు: ఒకటి కెనెటీడేప్ రికార్డర్. మూడవ బహుమతులు: జపాన్ మోడల్ 4-బ్యాండ్ నేషనల్ ట్రాన్సిస్టరు ధర రు. 270/- సగంధర. ప్రమోటర్ల తీర్మానం భాదుమైనది. తెల్ల కాగితంపై రెండ్మిది గడులు తయారుచేయాలి. 5 నుండి 13 వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి గడులలో నింపుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 27 వచ్చునట్లు అమర్చాలి. బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజీ, ప్యాకింగ్ ఖర్చులు చెల్లించాలి. మా కార్యాలయమునకు మొట్టమొదటగా చేరిన ఎంట్రీకి రు. 101/- సగటు ప్రత్యేక బహుమతిగా ఇవ్వబడును. ఎంట్రీలు హిందీ లేదా ఇంగ్లీషులోనే పంపాలి. ఫలితం కొరకు 45 పైసలు స్టాంపులు పంపాలి.

ముగింపు తేదీ: 10-10-77 ఫలితం తేదీ: 11-10-77

11	6	7
4	8	12
9	10	5

Metro Sales (A.J.V.) New Seelampur, Delhi-110 153.